జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 179 విశాఖపట్నం మంగళవారం 15 మార్చి 2022 8 పేజీలు వెల : 5.00

## సహజ మరణాలపై ... టీడీపీ రాజకీయం: జగన్



అమరావతి: సాధారణ మరణాలపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం మరణాలపై టీడీపీ చేస్తోన్న అసత్య ప్రచారంపై ఆయన అసెంబ్లీలో స్పందిస్తూ.. నేచురల్ డెత్స్‌పై టీడీపీ రాజకీయం చేస్తోంద న్నారు. సహజ మరణాలను కూడా వక్రీకరిస్తున్నారని దుయ్యబట్టారు. కల్తీ మద్యం మరణాలు గతంలోనే అనేక సార్లు జరిగాయి. కల్తీ మద్యాన్ని తమ ప్రభుత్వం ఉ క్కుపాదంతో అణిచివేస్తోందని.. రాష్ట్రంలో బెల్ట్ షాపులను సమూలంగా నిర్మూలించామన్నారు. "లాభాపేక్షతో గత ప్రభుత్వం మద్యం అమ్మకాలు జరిపింది. బడి, గుడి సమీపంలో కూడా యథేచ్ఛగా మద్యం అమ్మారు." అని సీఎం ధ్వజమెత్తారు.సహజ మరణాలు దేశవ్యాప్తంగా జరుగుతుంటాయి. దేశంలో ఎక్కడైనా 90 శాతం సహజ మరణాలే ఉంటాయి. అన్ని మరణాలు ఒకే చోట జరిగినవి కాదు. సాధారణ మరణాలపై టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని" సీఎం మండిపడ్డారు. తమ హయాంలో 43 వేల బెల్టు షాపులను ఎత్తివేశాం. మద్యపానం నియంత్రించాలన్నదే తమ లక్ష్యమని సీఎం అన్నారు.

## అక్రమ లే ఔట్ల క్రమబద్ధీకరణపై సుప్రీంకోర్టులో విచారణ



ఢిల్లీ: అక్రమ లే ఔట్ల క్రమబద్ధీకరణపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. దువ్వాడు సాగర్ రావు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం పిటీషన్‌పై విచారించింది. జస్టిస్ లావు నాగేశ్వరరావు నేతృత్వంలోని ధర్మాసనం ముందు కేసు విచారణ జరిగింది. తెలంగాణలో అక్రమ లే ఔట్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్‌ను అనుమతిస్తున్నారని న్యాయస్థానం దృష్టికి (మిగతా 2లో..)

## 2024లో.. ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తాం

### జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్

అమరావతి: 2024లో ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటంలో నిర్వహించిన జనసేన ఆవిర్భావ సభలో ఆయన ప్రసంగించారు. రాజకీయాల్లో విభేదాలుండొచ్చని.. వ్యక్తిగత ద్వేషాలొద్దన్నారు. వైసీపీని కూడా గౌరవించడం జనసేన సంస్కారమని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీలో బూతులు తిట్టే వారితో పాటు మంచి నేతలూ ఉన్నారని చెప్పారు. ఒక పార్టీని నడపాలంటే వేల కోట్లు ఉండాలా అని ప్రశ్నించారు. పార్టీ నడపడానికి కావాల్సింది సిద్ధాంతమని, ఎంత సింధువైనా బిందువుతో మొదలవుతుందని పవన్ పేర్కొన్నారు. నాయకత్వం అంటే ప్రతికూల పరిస్థితుల్లోనూ నిలబడాలని, ప్రశ్నించడమంటే మార్పునకు శ్రీకారమని పవన్ చెప్పారు. "వైసీపీ పాలసీపైనే ద్వేషం.. పార్టీ, నేతలపై కాదు. వైసీపీ కార్యకర్తల్ని ఆలోచించాలి. ఒక్క ఛాన్సని ఏపీని జగన్ నిండాముంచేశాడు. 32 మంది భవన నిర్మాణ కార్మికుల ఉసురు తీసింది వైసీపీయే. మూడు రాజధానుల మాట ఆ రోజెందుకు చెప్పలేదు. మద్దతిచ్చిన టీడీపీని కూడా ప్రశ్నించింది జనసేనే. ఏపీ రాజధాని ముమ్మాటికీ అమరావతే." అని పవన్ కల్యాణ్ అన్నారు.

**వైసీపీని కూడా గౌరవించడం జనసేన సంస్కారం**

వైసీపీని కూడా గౌరవించడం జనసేన సంస్కారమని ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన ఆవిర్భావ సభలో పవన్ మాట్లాడుతూ వైసీపీలో బూతులు తిట్టే వారితో పాటు మంచి నేతలూ ఉన్నారని



తెలిపారు. ఒక పార్టీని నడపాలంటే వేల కోట్లు ఉండాలా.. అని ప్రశ్నించారు. పార్టీ నడపడానికి కావాల్సింది సిద్ధాంతమని చెప్పారు. ఎంత సింధువైనా బిందువుతో మొదలవుతుందని పేర్కొన్నారు. నాయకత్వం అంటే ప్రతికూల పరిస్థితుల్లోనూ నిలబడాలన్నారు. నాయకుడికి ఉండాల్సింది పట్టు, విడుపు అని తెలిపారు. (మిగతా 2లో..)

## సభను ఇలాగేనా నడిపేది?: స్పీకర్‌తో నితీష్ వాగ్వాదం



పాట్నా: బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సోమవారంనాడు రాష్ట్ర అసెంబ్లీలో సహనం కోల్పోయారు. బీజేపీ సభ్యుడు కూడా అయిన స్పీకర్ విజయ్ కుమార్ సిన్హాను నిలదీశారు. రాజ్యాంగం ప్రకారం సభను నడపపాలని అన్నారు. స్పీకర్ తన వాదన వినిపించేందుకు ప్రయత్నించినప్పటికీ నితీష్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఆయుతో వాగ్వాదానికి దిగారు. "సభను ఇలాగే నడపాలని మీరు అనుకుంటున్నారా? ఇలాగే నడపాలని అనుకుంటే మేము సభను ముందుకు సాగనీయం. చర్చలు జరగాల్సిన తీరు ఇది కాదు" అని నితీష్ వ్యాఖ్యానించారు.దీనిపై స్పీకర్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. "మీరంతా కలిసే నన్ను అసెంబ్లీ స్పీకర్ చేశారు. ఇంతటి ఉ న్నత స్థానంలో కూర్చున్నప్పటికీ నా ప్రాంతానికి సంబంధించిన అంశానని నేను ప్రస్తావించలేక పోతున్నాను. సభ్యులందరినికీ సమ ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత స్పీకర్‌పై ఉంటుంది'' అని అన్నారు. వాగ్వాదం ఇలా మొదలైంది... తొలుత లఖిసరాయ్‌కి చెదిన అంశాన్ని బీజేపీ ఎమ్మెల్యే సంజయ్ సరావుగి లేవనెత్తారు. ఈ కేసులో నిందితులను అరెస్ట చేసినప్పటికీ వారిపై తదుపరి చర్యలు తీసుకేలేదని అన్నారు. ఈ దశలో సిన్హా జోక్యం చేసుకుంటూ "పోలీసులు లఖిసరాయి అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదు. దీనిపై మాకంటే సీఎంకే ఎక్కువ తెలిసి ఉంటుంది.
(మిగతా 2లో..)

## దీదీకి కొత్త ప్రత్యర్థి

### పంజాబ్ విజయంతో బెంగాల్‌పై ఆప్ ఫోకస్..



కోల్‌కతా: పంజాబ్‌లో సంచలన విజయంతో ఆమ్ ఆద్మీ పార్టీ పశ్చిమబెంగాల్‌పై ఫోకస్ పెట్టింది. 2023లో జరిగే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించింది. పార్టీ హై కమాండ్ నిర్ణయం మేరకు పశ్చిమబెంగాల్‌లోని ఆప్ శాఖ ఇప్పటికే క్యాంపెయిన్ ప్రారంభించింది. నిన్న కోల్‌కతాలో ర్యాలీ నిర్వహించిందని పశ్చిమబెంగాల్ ఆప్ ఇంఛార్జ్ సంజయ్ బసు తెలియజేశారు. ప్రారంభంలో కమ్యూనిస్టులతో తలపడిన తృణమూల్ కాంగ్రెస్ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో (మిగతా 2లో..)

## ఎయిర్ ఇండియా చీఫ్‌గా టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్



న్యూఢిల్లీ: ఎయిర్ ఇండియాకు కొత్త చీఫ్ వచ్చేశారు. టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌ను ఎయిర్ ఇండియా కొత్త చీఫ్‌గా నియమించినట్లు టాటా గ్రూప్ ప్రకటించింది. టర్కీకి చెందిన ఇల్కర్ ఐసి టాటా ఎయిర్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా ఉండేదుకు నిరాకరించిన నేపథ్యంలో టాటా గ్రూప్ ఈ ప్రకటన చేసింది.ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ అయిన ఎయిర్ ఇండియాను సొంతం చేసుకున్న టాటా గ్రూప్.. టర్కిష్ ఎయిర్‌లైన్స్ మాజీ సీఈవో ఇల్కర్ ఐసిని సీఈవోగా నియమించింది. అయితే, ఈ ప్రకటనపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో సీఈవోగా వచ్చేందుకు ఇల్కర్ నిరాకరించారు. ఈ నేపథ్యంలోనే టాటా గ్రూప్ తాజా ప్రకటన చేసింది. (మిగతా 2లో..)

## ఇండియాలో రోహింగ్యాల జీవన పోరాటం..

# మద్దతు లేక అగచాట్లు!



బెంగళూరు: ఉత్తర బెంగళూరులోని దాసరహళ్లిలో నగరంలోని అతిపెద్ద టెక్నాలజీ పార్కుల్లో ఒకటైన మాన్యత ఎంబీసీకి కొన్ని కిలోమీటర్ల దూరంలో 315 మంది రోహింగ్యా శరణార్థులు తాత్కాలిక నివాసం ఏర్పరచుకుని జీవిస్తున్నారు. దాదాపు 500 మంది ఉన్న రోహింగ్యా శరణార్థులు ఉన్న మూడు స్థావరాల్లో ఇదొకటి. మయన్మార్‌లో 'జాతి ప్రక్షాళన' సమయంలో అక్కడి నుంచి ప్రాణాలతో బయటపడిన వారే వీరంతా.వెదురు కర్రలతో నిర్మించుకున్న చిన్నచిన్న గుడారాలకు మరుగుగా చుట్టూ గోనె సంచులు కప్పుకున్నారు. ఒక్కో గుడారంలో సగటున ఆరుగురు వ్యక్తులు నివసిస్తున్నారు. మొత్తంగా 60 మంది చిన్నారులు సహా 63 కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయి. ప్రతి కుటుంబం తాము ఉంటున్న భూమి యజమానికి నెలకు రూ. 2 వేలు అద్దెగా చెల్లిస్తోంది. వారి గుడారాల చుట్టూ ప్లాస్టిక్ వ్యర్థాలు, బీరు సీసాలు వంటివి గుట్టలుగా పడి ఉన్నాయి. వ్యర్థాల సేకరణ ద్వారా వచ్చే డబ్బుల నుంచి వీరు ఇంటి అద్దె చెల్లిస్తారు. మిగిలిన దాంతో పొట్ట నింపుకుంటారు.వీరు ప్రధానంగా ముస్లింలే. నాలుగు దశాబ్దాలుగా హింసను ఎదుర్కొంటున్న జాతి సమూహమే రోహింగ్యాలు. మయన్మార్‌లో వీరికి అధికారికంగా గుర్తింపు లేదు. ప్రపంచంలోని (మిగతా 2లో..)



## అక్రమ లే ఔట్ల క్రమబద్ధీకరణపై సుప్రీంకోర్టులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

పిటీషనర్ జువ్వాడి సాగర్ రావు, తరపు న్యాయవాది శ్రవణ్ కుమార్ తీసుకొచ్చారు. తెలంగాణలో అక్రమ లే ఔట్లను క్రమబద్ధీకరించాలని 20 లక్షల 40 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు పిటీషనర్ తెలిపారు. అక్రమ లే ఔట్లకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం లేదని పిటీషనర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో విచారణ పెండింగ్‌లో ఉండగానే, ఆంధ్రప్రదేశ్‌లో 46 వేలు అక్రమ ప్లాట్లని క్రమబద్ధీకరించినట్లు పిటీషనర్ తెలిపారు. అక్రమ లేఔట్ల క్రమవిక్రయాలను ఎందుకు అనుమతిస్తున్నారని తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలను ధర్మాసనం ప్రశ్నించింది. అక్రమ లే ఔట్లని తరచూ క్రమబద్ధీకరించే అవకాశాలను ప్రభుత్వాలు కల్పించడం సరైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీని చట్టబద్ధతను నిర్ధయించడం కోసమే, అన్ని రాష్ట్రాలను పార్టీలుగా చేర్చి విచారణ చేస్తున్నామని ధర్మాసనం పేర్కొంది.ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల తరపున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. అన్ని జాగ్రత్తలు తీసుకునే లే ఔట్లను తెలంగాణ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేస్తోందని ధర్మాసనానికి నిరంజన్ రెడ్డి తెలిపారు. సమగ్ర విచారణ జరపాల్సి ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.సీబీఐతో సహా, మిగిలిన కొంతమంది పార్టీలు (రాష్ట్రాలు) కూడా కౌంటర్లు దాఖలు చేయాల్సి ఉందని ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణను ఏప్రిల్ 26కు ధర్మాసనం వాయిదా వేసింది.

## గుడ్లవల్లేరు సబ్ ఇన్స్పెక్టర్ బదిలీ



గుడివాడ,ప్రజాపాలన :కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సూర్య శ్రీనివాస్ .

## అన్నదాతకు అండగా ఎమ్మెల్యే ఉండగా.. దిగులెందుకు దండగ.. ఆర్.బి.కే చైర్మన్ కావూరి.రమణారెడ్డి



చీరాల : అన్నదాతకు అండగా..., రైతులకు ఎటువంటి సమస్యలువచ్చినా,సత్వరమే పరిష్కరించే చీరాలఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, ఆయన తనయుడు కరణం వెంకటేష్‌బాబులు ఉండగా, రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా సత్వరమే పరిష్కరిస్తారు, కాబట్టి ఎటువంటి సమస్యలు వచ్చినా, చీరాలలో రైతులు దిగులు పడాల్సిన అవసరం లేదని, ఆర్‌బికె చైర్మన్ కావూరిరమణారెడ్డి స్పష్టం చేశారు.చీరాల షాదీఖానాలో జరిగిన మండల సలహామండలి సమావేశంలో పలుఅంశాలను ఎజెండాలో చేర్చారు. ముఖ్యముగా ఖరీఫ్ ధాన్యం కొనుగోలు, ముగిసిన ధాన్యం కొనుగోలు, మార్చి15నుండి ప్రారంభం అవుతుందన్నారు.ఉద్యానశాఖ వారు కూరగాయల సాగు వాటికి వచ్చే సబ్సిడీలు, స్ప్రింక్లర్‌సిస్టమ్ గురించి వివరించారు.చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ,ఆర్.బి.కేల కోసం,రు. 18కోట్లు బడ్జెట్లో కేటాయించినందుకు, ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.రైతులు తెలియజేసిన సమస్యలను, ఎమ్మెల్యే కరణంబలరాం, వెంకటేష్‌బాబులు, దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.ఈ సమావేశంలో మండల సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, మండల వ్యవసాయఅధికారి సుమతి, ఉద్యానవనశాఖ అధికారి రమేష్, ఆర్.బి.కె. వివిఏలు మరియు యు.ఎస్. సభ్యులు గవినినాగేశ్వరావు, తేళ్ల మోషే, బుర్ల చిన్నవెంకటేశ్వర్లు, నల్లబోతు రేఖా, బోయిన సుబ్బారావు పాల్గొన్నారు.

## నేటితరానికి సంప్రదాయాలను అందిస్తున్న వారధులే గ్రామసేనాధిపతులు

చీరాల : దేవాంగ కార్పొరేషన్ తరుపున వశిష్ఠ ఆశ్రమ ఉత్తరాధికారి శ్రీ విశ్వంభరా నందగిరి స్వామిజీ అధ్యక్షతన, చీరాల మండలంలోని, హస్తినాపురం గ్రామ సేనాధిపతులు, ప్రజా ప్రతినిధులకు దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ ముఖ్యఅతిథిగా గౌరవ సత్కార మహోత్సవం నిర్వహించారు.గ్రామసేనాధిపతులు గుంటూరు బ్రహ్మం, బట్ట పోతురాజు,పెండెం పోలయ్య, మాచర్ల ప్రసాద్, గుంటూరు మస్తాన్ రావు,బట్ట వెంకటేశ్వర్లు, మాజీజడ్పీటీసీ పృథ్వి అరుణ, మాజీసర్పంచ్ పృథ్వి చాందిని లను, దేవాంగకార్పొరేషన్ తరుపున గౌరవ సత్కారం, హస్తినాపురం లో ఘనంగా నిర్వహించారు.చైర్మన్ బీరక సురేంద్ర మాట్లాడుతూ పూర్వీకులు ఆచారవ్యవహారాలు, సంప్రదాయాలను నాటి తరం నుండి, నేటి తరానికి అందిస్తున్న వారధులు సేనాధిపతులు, వివాహధిశుభకార్యాలు,దైవ కార్యక్రమాలు,సామాజికవర్గం నిర్వహించే ఏ కార్యక్రమం అయిన సేనాధిపతులు సలహాలు,సూచనలతో సక్రమంగా నిర్వహించేలా, ఉన్న మన రక్షణ వ్యవస్థ అయిన సేనాధిపతులను,మరియు ప్రజలకు,ప్రభుత్వానికి వారధులుగా ఉన్న ప్రజాప్రతినిధులను సత్కరించటం సంతోషంగా ఉంది.గత ప్రభుత్వాలు ఏనాడు దేవాంగ సామాజిక వర్గాన్ని గుర్తిం చలేదు కానీ నేడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మనల్ని గుర్తించి దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలనే ఈరోజు మన సామాజిక వర్గ పెద్దలకు,ప్రజా ప్రతినిధులకు సత్కరించుకునే అవకాశం కలిగింది,కనుక జగన్మోహన్ రెడ్డికి ఈ వేదికద్వారా, కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.అధ్యక్షులు మాట్లాడుతూ, మన దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ గా విద్యావంతుడు,సహృదయుడైన బీరక సురేంద్రకి పదవి ఇవ్వడం మనందరి అదృష్టం, అలాగే దేవాంగకార్పొరేషన్ ఏర్పాటు చేసిన జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలన్నారు.సేనాధిపతులు మాట్లాడుతూ, సేనాధిపతులను గుర్తించి, చైర్మన్ సురేంద్ర ప్రతి ఒక్క సేనాధిపతి ఇంటికి వచ్చి, ఆహ్వానించి ఇలా సత్కారం చేయటం సంతోషం,సురేంద్రకు అన్నివేళలా ,మేము అందరం తోడుగా ఉంటాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఠా అసాములు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## థైరోనార్మ్ పేరుతో నకిలీ మందుల వ్యాపారం నడుపుతున్న వైసిపీ నాయకుని పై అధికారులు ఉక్కుపాదం మోపాలి



నరసరావుపేట: నరసరావుపేట కేంద్రంగా థైరాయిడ్ వ్యాధికి ఉపయోగించే మందులను థైరోనార్మ్ పేరుతో నకిలీ మందులను అమ్ముతున్న నరసరావుపేట వైసిపీ నాయకుని పై తక్షణమే జిల్లా డ్రగ్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు డిమాండ్ చేశారు.నరసరావుపేట పట్టణంలో స్థానిక 27 వార్డులో జరిగిన ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న డా.చదలవాడ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఫోన్ లో సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నకిలీ మందులను తయారు చేసి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీసి అక్రమ సంపాదనే ధ్యేయంగా వ్యాపారం కొందరు వైసీపీ నాయకులు కొనసాగిస్తున్నారన్నారు.నరసరావుపేటకు చెందిన వైకాపా నాయకుని పై తక్షణమే జిల్లా వైద్యాధికారులు,డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు చర్యలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలని వైసీపీ నాయకులు నరసరావుపేటలో పిల్లలు తాగే కల్తీ పాలు,అక్రమ ప్రభుత్వ బియ్యం,కల్తీ నూనెలు మరియు కల్తీ ఆహార పదార్ధాలను ప్రజలకు అమ్ముతూ అక్రమంగా సంపాదించుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బ తీస్తున్నారన్నారు.ఆయా వ్యాపార వర్గాల నుండి స్థానిక వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నెల నెలా ముడుపులు తీసుకుంటూ అక్రమ వ్యాపారస్తులకు అండగా నిలుస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే థైరాయిడ్ వ్యాధికి వాడే థైరోనార్మ్ మందులను నకిలీ మందులుగా తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపారం కొనసాగిస్తున్న తమ వైసీపీ నాయకుణ్ణి జిల్లా వైద్యాధికారులకు అప్పగించాలనిన్నారు.ఇప్పటి వరకు ఆయన రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగించిన వ్యాపారం పై విచారణ జరిపి ఆయన అక్రమ మందుల వ్యాపార సముదాయాన్ని సీజ్ చేయించి అతని పై చట్టపరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని డా??చదలవాడ డిమాండ్ చేశారు.ఈ ప్రజా చైతన్య యాత్రలో టీడీపీ వార్డ్ నాయకులు కాకుమాను వెంకట్ రావు,స్వస్తిక్ సూరి,కోడూరి రాము,వెంకటేశ్వరరావు, గోగుల శివుడు,కోడెల రత్తయ్య,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్ మరియు నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఆయిల్ విక్రయిస్తే కఠిన చర్యలు



పొన్నూరు మార్చ్14 (ప్రజా పాలన ప్రతినిధి) యుద్ధం పేరుతో అధిక ధరలకు వంట నూనెలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని పొన్నూరు లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ లిల్లి హెచ్చరించారు. సోమవారం పొన్నూరు పట్టణంలోని పలు దుకాణాల్లో దాడులు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ లో 143 ధర ఉన్న పామాయిల్ ప్యాకెట్ ను 160 కు విక్రయిస్తున్నారు.ఫ్రీడమ్ ప్యాకెట్ 155 ధర అయితే 179 కు విక్రయిస్తున్నారన్నారు.శ్రీ రాఘవ జనరల్ స్టోర్స్‌స్టోర్స్ లో ప్రియ గోల్డ్ 143 ధర కు 150 విక్రయిస్తున్నారు.స్టార్ కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ లో ప్రియ గోల్డ్ పామాయిల్ ధర 143 ఉంటే 150 ధరకు విక్రయిస్తున్నారు.ముగ్గురిపై లీగల్ మెట్రాలజీ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేశామని తెలిపారు.ఈ దాడుల్లో విజిలెన్స్ సిఐ శ్రీహరి, ఎంపిడిఓ భ్రమరాంబ,సీఎస్ డిటి వెంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## పార్స్ బద్వేల్ మండల ఎంపీటీసీ అభ్యర్థిగా డి. ఓబులేసు



మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) బద్వేల్ మండల ఎంపీటీసీ అభ్యర్థిగా డి. ఓబులేసు నియమితులయ్యారు. ఈ మేరకు బద్వేల్ అసెంబ్లీ అధ్యక్షులు ముండ్లపాటి పిచ్చయ్య, బద్వేల్ మండల ఎంపీటీసీ అభ్యర్థిగా డి. ఓబులేసును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు . మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డి. ఓబులేసు ను సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు. డి. ఓబులేసు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## పార్స్ పీలేరు నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్‌గా తరిగొండ పురుషోత్తం



మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) పీలేరు నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్గా తరిగొండ పురుషోత్తం నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు ఎం. బలరాం, పీలేరు వైస్ ప్రెసిడెంట్గా గా తరిగొండ పురుషోత్తం ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో జిల్లాపరిషత్, జెడ్పిటీసీ, మండల పరిషత్, ఎంపీటీసీ కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తరిగొండ పురుషోత్తం ను సిడబ్ల్యూసి మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు తరిగొండ పురుషోత్తం నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## సముద్రం యొక్క ఉనికి బాగుండాలంటే సముద్ర తాబేళ్ల ఆవశ్యకత ఉంది



వేటపాలెం : సముద్రం యొక్క ఉనికి బాగుండాలంటే, సముద్ర తాబేళ్ల మనుగడ మనం కాపాడాలని, సముద్ర తాబేళ్లు ఆవశ్యకత ఉందని, రిటైర్డ్ సైంటిస్ట్, డాక్టర్ డి.వి.చెంగల్‌రావు అన్నారు.వేటపాలెం మండలం రామచంద్రపురం సముద్రతీర ప్రాంతంలో గిద్దలూరు డివి జన్ ఒంగోలు రేంజ్ ఏపీ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ట్రీ ఫౌండేషన్ - ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన సముద్ర తాబేళ్ల సంరక్ష ణా కేంద్రం నుండి 70 సముద్ర తాబేళ్ల పిల్లలను, సురక్షితంగా సముద్రంలోకి వదిలే కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా డాక్టర్ చెంగల్ రావు పాల్గొన్నారు. ట్రీ ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త శవనం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో, ముఖ్య అతిధి డాక్టర్ డివి.చెంగలరావు చేతుల మీదగా, సముద్రంలోకి సముద్ర తాబేలు వదిలేశారు. రామచంద్రాపురం గ్రామ సముద్ర తాబేళు సంరక్షణ కేంద్రం నుండి, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో మొత్తం 12 తాబేళ్ల నుండి 1207 గుడ్లను సేకరించగా, 128 గుడ్లలో, 70 పిల్లలను సురక్షితంగా ఈరోజు సముద్రంలో వదలడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా,2022 సంవత్సరానికి మొదటగా ఇక్కడ వదలడం జరిగిందని, జిల్లా సమన్వయకర్త చంద్రారెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో సముద్ర తాబేళ్లు సంరక్షకులు కొండూరి వెంకటేష్, వాయిల జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

- వేటపాలెం మండలం రామాపురం గ్రామ సముద్రతీరం నందు ఏర్పాటుచేసిన సముద్ర తాబేళ్లు సంరక్షణ కేంద్రంలో నాలుగు తాబేళ్ల నుండి సేకరించిన 441గుడ్లలో, ఈరోజు 160ఆలీవ్ రెడ్లీ సముద్ర తాబేళ్ల పిల్లలను,రామాపురం గ్రామ పెద్దకాపు సున్నపుసుబ్బారావు చేతులమీదుగా, సముద్రంలోకి సురక్షితంగా వదలడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రీ ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త శవనం చంద్రారెడ్డి, సముద్ర తాబేళ్లు సంరక్షకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## మద్దతు లేక అగచాట్లు!

(మొదటి పేజీ తరువాయి)

అతిపెద్ద శరణార్థి శిబిరంగా పేరుగాంచిన బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్ ప్రాంతానికి జనవరి 2022 నాటికి 9,20,994 మంది రోహింగ్యాలు తరలిపోయినట్టు అంచనా.భారత్‌లోని యునైటెడ్ నేషన్స్ హై కమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ (యూఎన్‌హెచ్‌సీఆర్) ప్రకారం 31 డిసెంబరు 2021 వరకు 23,592 మంది శరణార్థులు ఆశ్రయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అలాగే, యూఎన్‌హెచ్‌సీఆర్ భారత గణాంకాల ప్రకారం జనవరి 2019 నాటికి 18 వేల మంది రోహింగ్యాలు దేశంలో ఉన్నారు. ప్రపంచంలోనే అత్యంత హింసను ఎదుర్కొంటున్న మైనారిటీగా ఐక్యరాజ్య సమితి వీరిని గుర్తించింది. వీరికంటూ ఎక్కడా ప్రాథమిక హక్కులు లేవు. లైంగకంగానూ హింసను ఎదుర్కొంటున్నారు. ఇండియా, బంగ్లాదేశ్‌సహా ప్రపంచంలోని పలు దేశాలకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పారిపోవడానికి ముందు వీరంతా తూర్పు మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రంలో ఉండేవారు. ఇప్పుడు వీరంతా శరణార్థులుగా మారిపోయి కాస్తంత గౌరవం కోసం, జీవనోపాధి కోసం కష్టపడుతున్నట్టు 'ఇండియా స్పెండ్' పేర్కొంది. బెంగళూరులోని గుడారాల్లో తలదాచుకుంటున్న శరణార్థుల్లో చాలా మంది రైతులే. వారికి తమ గ్రామాల్లో పశు సంపదతోపాటు వ్యాపారాలు కూడా ఉండేవి. "నా కుటుంబానికి 200-250 ఎకరాల భూమి ఉంది. 15 నుంచి 20 మంది మా కోసం పనిచేసేవారు. నేనేమీ పేదవాడిగానో, మురికివాడలోనో పుట్టిన వ్యక్తిని కాదు" అని రఖైన్‌లోని బోలి బజార్‌కు చెందిన శరణార్థి కరీముల్లా (42) తెలిపారు. మయన్మార్‌లో రోహింగ్యాలపై హింస తర్వాత 2013లో కరీముల్లా కుటుంబం 15 రోజులపాటు అడవుల్లో నడుస్తూ చివరికి భారత్ చేరుకుంది. "మేం ఆకులు తినడం ద్వారానే ప్రాణాలు నిలుపుకున్నాం. ఈ క్లిష్ట సమయంలో ఎంతోమంది చనిపోవడాన్ని మేం కళ్లారా చూశాం" అని కరీముల్లా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇక్కడ నివసిస్తున్న వారందరివీ దాదాపు ఇలాంటి గాథలే.శరణార్థుల కోసం కానీ, ఆశ్రయం కోరే వారి కోసం కానీ భారత్‌లో ప్రత్యేకించి ఎలాంటి చట్టమూ లేదు. వీరికోసం ఉన్నవి పరిమిత చట్టాలే. ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపైనే వీరు ఆధారపడతారు. కాబట్టి శరణార్థులకు మద్దతు ఇవ్వడంతోపాటు వారి నిర్వహణ కోసం జవాబుదారీగా ఉండే చట్టం చేయాల్సిన అవసరం ఉందని శరణార్థులు అభిప్రాయపడ్డారు. ఇలా చేయడం వల్ల జీవనోపాధి ముప్పును ఎదుర్కొంటున్న వేలాదిమంది రోహింగ్యాలు, ఇతర శరణార్థులకు ఆరోగ్య సంరక్షణ, రేషన్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుతాయని చెబుతున్నారు. అక్టోబర్ 2021లో కర్ణాటక ప్రభుత్వం దాని మునుపటి వైఖరిని సవరిస్తూ.. బెంగళూరుతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఉన్న రోహింగ్యాలను పంపించివేసేందుకు తక్షణ ప్రణాళిక ఏదీ చేయలేదని, బహిష్కరణపై సుప్రీంకోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉంటామని తెలిపింది. ఆర్‌ఆర్‌ఏజీ నివేదిక ప్రకారం.. 2021 వరకు నాలుగేళ్లలో కనీసం 1,178 మంది రోహింగ్యాలు వివిధ రాష్ట్రాల్లో అరెస్టయ్యారు. కర్ణాటకలోనూ ఏడుగురిని అరెస్టు చేశారు. 2021లో కనీసం 354 మంది రోహింగ్యా శరణార్థులు అరెస్టయ్యారు. జమ్మూకశ్మీర్‌లో అత్యధికంగా 174 మంది, ఢిల్లీలో 95మంది అరెస్టయ్యారు. వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ నుంచి వచ్చే హిందూ, సిక్కు, బౌద్ధ, జైన్, పార్శీ, క్రిస్టియన్ వంటి హింసను ఎదుర్కొన్న మతపరమైన మైనారిటీలకు మాత్రమే పౌరసత్వాన్ని అందిస్తుంది. ప్రధానంగా రోహింగ్యా వంటి ఏ దేశమూ లేని వర్గాలను ఇది మరింత దూరం చేస్తుంది.

## దీదీకి కొత్త ప్రత్యర్థి

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీతో ఢీకొంది. సంచలన విజయం సాధించింది. బీజేపీ ప్రతిపక్షానికే పరిమితమైంది. ఇక ఆమ్ ఆద్మీ పార్టీ కూడా బెంగాల్‌లో పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో త్రిముఖ పోటీ తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు. కొత్త ప్రత్యర్థిని దీదీ ఎలా ఎదుర్కొంటారోనని ఆసక్తిగా గమనిస్తున్నారు. బీజేపీకి ప్రత్యామ్నాయ శక్తిగా అవతరించాలనుకుంటోన్న దీదీకి ఇప్పుడు ఆప్ రూపంలో కొత్త ప్రత్యర్థి ఎదురుకావడంతో ఆమె తన వ్యూహాలకు పదును పెట్టక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది.

## ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించడమంటే మార్పునకు శ్రీకారమని వ్యాఖ్యానించారు. 2024లో ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ పాలసీపైనే ద్వేషం.. పార్టీ, నేతలపై కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.2024 ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వస్తే ఆధునిక పపరిపాలన అంటే ఏమిటో ప్రజలకు చూపిస్తామని, ఏ వర్గం పైనా పక్షపాతం చూపకుండా అందరినీ సమదృష్టితో చూస్తామన్నారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. అమరావతిలో అశేష జనవాహిన మధ్య జరుగుతున్న జనసేన ఆవిర్భావోత్సవంలో ప్రసంగిస్తున్నారు పవన్ కళ్యాణ్. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ పార్టీ తీరుపైనా, ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలపైనా ఏకిపారేశారు పవన్. వైసీపీని అధికారంలోకి తీసుకొస్తే సొంత పార్టీ నేతలనే ఇబ్బందులకు గురిచేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారా ఏమిటి అని ప్రశ్నించారు.అధికారం అప్పగించిన ప్రజలకు రాజధాని ఏమిటో తెలియకుండా పరిపాలన సాగిస్తున్నారని, అమరావతి మాత్రమే ఏపీకి రాజధానిగా ఉంటుందని, మరేది రాజధాని కాదని స్పష్టం చేశారు జనసేనాని. తాము అధికారంలోకి వస్తే కర్నూలుకు దామోదరం సంజీవయ్య పేరు పెడతాం.. విశాఖను విశ్వనగరంగా అభివృద్ధి చేస్తాం.. తెల్లరేషన్ కార్డుదారులకు ఉచితంగా ఇసుక పథకం ప్రవేశపెడతాం.. బలమైన నూతన పారిశ్రామికి విధానం తీసుకొస్తాం అని హామీ ఇచ్చారు జనసేనాని పవన్ కళ్యాణ్. సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని తెలియజేశారు. ఏటా ఐదు లక్షల ఉద్యోగాలు, అప్పులు లేని ఆంధ్రప్రదేశ్ తమ లక్ష్యంగా పేర్కొన్నారు పవన్ కళ్యాణ్.

## ఎయిర్ ఇండియా చీఫ్‌గా టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్.చంద్రశేఖరన్ ప్రస్తుతం టాటా సన్స్ చైర్మన్‌గా ఉన్నారు. ప్రభుత్వం నుంచి ఎయిర్ ఇండియాను సొంతం చేసుకోవడంలో చంద్రశేఖరన్ కీలక పాత్ర పోషించారు. చంద్రశేఖరన్ ఇటీవల ఎయిర్ ఇండియా సిబ్బందికి ఓ సందేశం ఇచ్చారు. ఎయిర్ ఇండియాను ప్రపంచస్థాయికి చేర్చేందుకు టాటా గ్రూప్ కట్టుబడి ఉందని అందులో పేర్కొన్నారు. కస్టమర్ సర్వీస్‌లో ఎయిర్ ఇండియాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు గ్రూప్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. 69 సంవత్సరాల తర్వాత ఈ ఏడాది జనవరి 27న ఎయిర్ ఇండియా తిరిగి టాటా గ్రూప్ సొంతమైంది.

# ఎన్టీఆర్ నిషేధం విధిస్తే మద్యపానాన్ని ఏరులై పారించిన దుర్మార్గుడు చంద్రబాబు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి14: అసెంబ్లీ, మార్చ్ 14: మహానుభావుడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రంలో మద్యపాన నిషేధం విధించి అమలు చేశారని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన దుర్మార్గుడు చంద్రబాబు మద్యాన్ని ఏరులై పారించారని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీలో మంత్రి కొడాలి నాని మాట్లాడారు. మద్యపాన నిషేధంపై సభలో మాట్లాడే నైతిక అర్హత చంద్రబాబుకు, ఆయన పార్టీ సభ్యులకు లేదని అన్నారు. ఎన్టీఆర్ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తే చంద్రబాబు దానికి తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో బెల్ట్ షాపులు, బార్లు, వైన్ షాపులు, వాటికి అనుబంధంగా పర్మిట్ రూములు వచ్చాయన్నారు. మద్యాన్ని భయంకరంగా ఏరులై పారేలా చేశాడన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే మద్యపానం అమలు చేయాలని, మద్యాన్ని ఏరులై పారించాలని, మద్యంపై వచ్చే ఆదాయాన్ని పోగొట్టుకోకూడదని ఈనాడులో రామోజీరావు కథలుకథలుగా కథనాలు రాశాడన్నారు. టిడిపి అధికారం కోల్పోతే మద్య నిషేధంపై రామోజీరావు ఉద్యమాలను నడిపే పరిస్థితికి వచ్చాడన్నారు. రామోజీరావుకు వయసు వచ్చింది కానీ బుద్ధి మాత్రం రాలేదన్నారు. జంగారెడ్డిగూడెంలో సహజంగా మరణాలు సంభవించాయని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఎక్కడా ఆందోళన చేయలేదని, ఆసుపత్రులకు తీసుకు రాలేదని, కేసులు పెట్టలేదని, అక్రమ మద్యం లేదా నాటుసారా వల్ల చనిపోయారని చెప్పలేదన్నారు. మద్యపాన నిషేధానికి తూట్లు పొడిచిన చంద్రబాబు మాత్రం జంగారెడ్డిగూడెం వెళ్తున్నానని, అసెంబ్లీకి వెళ్లి గొడవ చేసి వాయిదా వేయించుకుని రావాలని తన పార్టీ చెప్పాడన్నారు. దీంతో సభను నడవకుండా డ్రామా చేసే కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. సిగ్గులేని నీచాతి నీచమైన ప్రతిపక్షనేత రాష్ట్రానికి దొరకడం దౌర్భాగ్యమని అన్నారు. రాష్ట్రంలో మద్యం వల్ల చనిపోయిన ప్రతి వ్యక్తి ఉసురు చంద్రబాబుకు తగులుతుందని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున నడుస్తున్న బెల్టుషాపులను, వైన్ షాపులకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూమ్ లను రద్దు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు దిగిపోయే ముందు ఐదేళ్లకు బార్లను రెన్యువల్ చేసినప్పటికీ వాటిని కూడా సీఎం జగన్ రద్దు చేశారని తెలిపారు. అయితే బార్ల యజమానులు కోర్టుకు వెళ్లి అనుమతులు తెచ్చుకున్నారన్నారు. చంద్రబాబు వల్లే రాష్ట్రంలో నేటికీ బార్లు నడుస్తున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన చంద్రబాబు లాంటి వెధవల నాయకత్వంలో ఉన్న టిడిపి సభ్యులు సభలో సిగ్గులేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదవాడికి మద్యం అందుబాటులో ఉండకూడదని వాటి రేట్లను భారీగా పెంచారన్నారు. మద్యం ధరలు పేదలకు అందుబాటులో ఉండాలంటూ ప్రతిపక్ష సభ్యులు నిరసనలు, ధర్నాలు కూడా చేశారన్నారు. చంద్రబాబు కూడా బహిరంగ సభలో మద్యం బ్రాండ్ల పేర్లు చెప్పి వాటిని ప్రోత్సహించారన్నారు. ఇప్పుడు సభలో డ్రామా ఆడడానికి ఈనాడు రామోజీరావు కారణమని అన్నారు. సహజ మరణాలను మద్యం వల్ల జరిగినట్టుగా కథనాలు రాయడం జరిగిందన్నారు. చంద్రబాబు కూడా సిగ్గులేకుండా తెల్లారేసరికి జంగారెడ్డిగూడెం బయలుదేరి వెళ్లాడన్నారు. ఏదైనా మాట్లాడితే సిగ్గు, శరం లేకుండా వెక్కి వెక్కి ఏడుస్తాడన్నారు. చంద్రబాబు ఎందుకు ఏడుస్తున్నాడో కూడా తెలియదన్నారు. రాజకీయాల కోసం ఆడ వాళ్లను కూడా అడ్డం పెట్టుకోవడానికి, మద్యాన్ని ప్రోత్సహించడానికి చంద్రబాబు అలవాటు పడ్డాడని అన్నారు. సభ సజావుగా నడవాలంటే చంద్రబాబు డ్రామాలో భాగస్వాములైన వాళ్లందరినీ సస్పెండ్ చేసి బయటకు పంపాలని అసెంబ్లీ స్పీకర్ కు మంత్రి కొడాలి నాని విజ్ఞప్తి చేశారు.

## నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచిన కసిరెడ్డి శాంత కుమారి రాష్ట్ర స్థాయి పురస్కారం అందజేత




గోకవరం : ప్రజాపాలన ప్రతినిధి: ఆదివారం హైదరాబాద్ లో జరిగిన యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ చైర్మన్ బాలు ఆధ్వర్యంలో తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల లో సోషల్ సర్వీస్ చేస్తున్న వారిని గుర్తించి రాష్ట్రస్థాయిలో పురస్కరాలు జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామం కు చెందిన కసిరెడ్డి శాంతి కుమారి తమ శ్రమనే లక్ష్యం గా భావించి సమాజంలో ఎన్నో సేవలు చేస్తూ,ఆకలి అన్న వాడికి అన్నం పెట్టి ఆపదలో ఉన్నవారికి ధైర్యం చెప్పి,ఏ సమయంలో నైనా మాకు బ్లడ్ కావాలి అని అడిగిన ఎప్పుడు కూడా కాదు అనుకుండా తను రక్తదానం చేసి ఎంతో మందితో రక్తదానం చేయించినటువంటి మన శాంతి కుమారి కి ఈరోజు తెలంగాణలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ చైర్మన్ బాలు ,అడిషనల్టి.ఎస్ ఆర్.టి.సి ఎం.డి వి.సి సజ్జనార్ ఐ పి ఎస్,డాక్టర్ సంపత్ కుమార్, కొంత మంది ప్రముఖుల చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో పురస్కార అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శాంత కుమారి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి. సమాజం లో ఉన్నందుకు ఆపద అన్నవారికి చేయి అందించడం మన బాధ్యత నేటి యువతకు సర్వీస్ అంటే ఫ్యాషన్ గా మారాలి. అప్పుడే కొంచెం అయిన రక్త కొరతను నిర్మూలించవచ్చును. అని ముందుగా ప్రతి విషయంలోను సపోర్ట్ చేస్తున్నావ్ తన తల్లిదండ్రులకు, గైడ్ చేస్తున్నా తన అన్నయ్యలకు తనతో పాటుగా ఎప్పుడు బ్లడ్ కావాలి అని అడిగిన సపోర్ట్ చేస్తున్న ప్రతి అన్నదమ్ములకు, అక్కాచెల్లెళ్లకు, స్నేహితులకు ఆపద అంటే ఆదుకునే ప్రతి ఒక్క సైనికునికి ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నాను. అని ఆమె మాటల్లో వ్యక్త పరిచారు. మీరు మరింత సేవలు సమాజానికి అందించాలని ముఖ్యం గా మీకు సపోర్ట్ చేస్తున్న మీ తల్లిదండ్రులకు మీ అన్నయ్యలకు ఇంతటి మంచి వ్యక్తినీ మాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ మరింత ఉన్నంతంగా ఎదగాలని కోరుకుంటున్నాము.

## దళిత మహిళ నేలం ఏసమ్మ ను పరామర్శించిన నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం



చిలకలూరిపేట:(ప్రజా పాలన) వైసీపీ నేత ఆరుమళ్ల వెంకటశివ ఎస్సి మహిళలు నేలం ఏసమ్మ,ఎద్దు సురేఖ లను అసభ్యకరంగా కులం పేరుతో దూషించిన కేసులో వారికి న్యాయం జరిగేలా ఎమ్మెల్యే విడదల రజనీ చర్యలు తీసుకోవాలని నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. నేనున్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని మురికిపూడి గ్రామంలో బాధితుల ఇంటిలో వారిని పరామర్శించారు. ఎస్సి కమీషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ఆదేశించినా బాధితులకు న్యాయం జరక్కపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం దిశ పేరుతో హడావుడి తప్ప అధికార పార్టీ నేతలు వేధిస్తున్న కేసుల్లో చర్యలు తీసుకోలేక పోవడం వారి అసమర్థతకు నిదర్శనం అన్నారు. చిలకలూరిపేట రూరల్ సి ఐ, నరసరావుపేట డిఎస్పీ, గుంటూరు రూరల్ ఎస్పీ స్పందించి నిందితుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు డిజీపీ కి,ఎస్సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ కు నవతరంపార్టీ నుండి వినతిపత్రాన్ని అందిస్తామని తెలిపారు.అధికార పార్టీపై గౌరవం కలగాలంటే ఎమ్మెల్యే విడదల రజనీ జోక్యం చేసుకుని బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. 12.05.2021 నుండి నేలం ఏసమ్మ ఫిర్యాదు పట్టించుకోకుండా ఉండటంతోడీజీపీ ని కలవాలని,అవసరమైన సందర్భంలో అన్నీ దళిత సంఘాల నాయకులను కలసి “చలో మురికిపూడి” కి పిలుపు ఇస్తామని రావుసుబ్రహ్మణ్యం తెలిపారు.

## విజ్ఞాన్ నిరులాలో నేషనల్ పై డే వేడుకలు




గుంటూరు.మార్చి 14.ప్రజాపాలన ప్రతినిధి :భారత దేశానికి చెందిన గణిత వేత్త ఆర్య భట్టు “పై” విలువను నాల్గవ డెసిమల్ పాయింట్ వద్ద కనుగొన్న గుర్తుగా ప్రతి ఏటా దేశంలో జరుపుకునే ‘ నేషనల్ పై డే’ వేడుకలు తమ కళాశాలలో ఘనంగా నిర్వహించినట్లు విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి. రాధిక వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో గణిత అవధానిగా స్థానం సాధించిన పదేళ్ల అనఘా లక్ష్మీ ని ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గణితంలో సంధించిన ప్రశ్నలకు లక్ష్మీ సునాయాసంగా సమాధానం ఇచ్చి అబ్బురపరిచింది. ప్రిన్సిపల్ రాధిక మాట్లాడుతూ.. అద్భుత ఆవిష్కరణలలో మూలమైన సిద్ధాంతాలకు ఆర్యభట్టు బీజాలని అందించారు అని తెలిపారు. ప్రతి విద్యార్థి లో ఒక వినూత్న ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి ఆ మార్గం వైపు రాణించేలా ప్రోత్సహిస్తే గొప్పగా తయారు అవుతారని, దేశ భవితలో భాగం కూడా అవుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## నాటుసారా కేంద్రాలపై దాడులు చేయాడం లేదు: ఎస్.మల్లి



కావలి మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి :కావలి నియోజకవర్గం లో నాటుసారా ఏరులై పారుతున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోగోలు మండలం లో తిప్ప గ్రామంలో మాత్రమే అధికారులు దాడులు చేస్తున్నారని, అటవీ ప్రాంతంలో తీరప్రాంతాల్లో దాడులు చేయలేదని అధికారులు వీటిపై దృష్టి పెట్టాలని కోరారు. అలాగే బెల్టు షాపులపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, వాసు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆరెమండ లో మెగా వైద్య శిబిరం

పొన్నూరు మార్చ్ 14(ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండలం మన్నవ పి హెచ్ సి పరిధిలోని ఆరెమండ గ్రామం లో మేగా వైద్య శిబిరం ఆదివారం ఆరంభిందో104 వైద్య సేవ కార్యక్రమాలు జరిగాయి.ఈ వైద్య సేవలలో భాగం గా దయాబెటిక్, బీపీ,థైరాయిడ్,ఫిట్స్ వంటి దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడే రోగులకు చికిస్తలు చేసి,మందులు అందించడం జరిగింది. మలేరియా,డెంగ్యూ ప్రబలకుండా ప్రజలలో అవగాహన,సూచనలు విలువైన సమాచారాన్ని అందించారు. ఆరోగ్య అధికారి డాక్టర్ సిద్ధిక్ ప్రజల ఆరోగ్యాన్ని ఉద్దేశించి ఇటువంటి సేవలని ప్రజలు విరివిగా వినియోగించుకొని మెరుగైన ఆరోగ్యం పొందాలని సూచించారు. ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలకు తగు రక్త పరీక్షలు, చేసి,ఆహార నియమాల పట్ల సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో డాక్టర్ సిద్ధిక్ సర్పంచి డీఈవో హర్ష , శేకర్, ఏఎన్ఎం దుర్గ, ఆశ వర్కర్స్ అరుణ సుజాత పాల్గొన్నారు.

## మార్కెట్ లో టయోటా కిర్లోస్కర్ మోటార్ కూల్ న్యూ టయోటా గ్లాన్జా

గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి మార్చి11: టయోటా కిర్లోస్కర్ మోటార్ ( టీకేఎం ) వారి కూల్ న్యూ టయోటా గ్లాన్జా కోసం 2022 మార్చి 9 ఉంచి ‘ బుకింగ్స్ ప్రారంభాన్ని ప్రకటించింది . భారతదేశంలో అత్యంత అందుబాటు ధరలకి వాహనాలు అందించే టయోటా , విలువ కోరుకునే వినియోగదారులు , మొదటిసారి టయోటా వాహనాలు కొనేవారికోసం కూల్ న్యూ గ్లాన్జా డైనమిక్ లుక్స్ ప్రత్యేకమైన టయోటా గుర్తింపుని స్టైలిష్ స్పోర్టీ డిజైన్ ని లక్ష్యంగా చేసుకుంది . కూల్ న్యూ గ్లాన్జా మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ( ఎంటీ ) , అదేవిధంగా ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ లు ( ఏఎంటీ ) – రెండింటిలోనూ లభిస్తుంది . ఇది శక్తివంతమైన , ఇంధన సామర్థ్యం గల ‘ కే – సిరీస్ ఇంజిన్'ని కలిగి ఉంటుంది . 66 కెడబ్ల్యు ( 89 పిఎస్ ) శక్తితో , కొత్త గ్లాన్జా మెరుగైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించడానికి కొత్త , మెరుగైన , సమర్థవంతమైన పెట్రోలు ఇంజిన్ కలిగి ఉంది . టయోటా వాహనం కలిగి ఉండటం అనే అద్భుతమైన అనుభవాన్ని పూర్తి చేయడానికి తయారు చేసిన కూల్ న్యూ గ్లాన్జాలో కారుకి , టయోటాకి కనెక్ట్ చేయడానికి ఉన్న ఫీచర్లతో నిండి ఉంది . ఈ ఫీచర్లు వినియోగదారులకు సౌకర్యాన్ని ఇవ్వడానికి రూపొందించారు .ఈసందర్భంగా బుకింగ్ ల ప్రారంభంపై టీకేఎం సేల్స్ , స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ , “ అధునాతనమైన , అందుబాటు ధరల కోసం కోసం చూస్తున్నవారి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన కూల్ న్యూ గ్లాన్జాని మీకు పరిచయం చేయడం మాకు సంతోషంగా ఉంది . ఇన్ని సంవత్సరాలుగా టయోటా గ్లానాపై తమ నమ్మకాన్ని , విశ్వాసాన్ని ఉంచినందుకు మా వినియోగదారులకి మేము హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం . 2019 లో టయోటా గ్లాన్జాని ప్రారంభించడం , టయోటా ఇండియా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి , ఎందుకంటే ఈ కారు ఎంతో మంది మొదటిసారి టయోటా వాహనాలు కొనుగోలు చేసేవారిని , ఇప్పటికే ఉన్న టయోటా వినియోగదారులని ముఖ్యంగా టెర్ 2 టెర్ 3 మార్కె తీసుకువచ్చిందన్నారు.

## చర్చిల నిర్మాణానికి కృషి చేస్తా: ఎంపీపీ కొక్కిలిగడ్డ



పొన్నూరు మార్చ్14 (ప్రజా పాలన ప్రతినిధి) : చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ గత కొన్ని సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉండి నిర్మాణానికి నోచుకోకుండా ఉంది. ఆ మందిరమును ఆ గ్రామంలో నివసిస్తున్న చేబ్రోలు ఎంపీపీ కొక్కిలిగడ్డ సాహితికిరణ్ ఆహ్వానం మేరకు ఏ.పి స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చేబ్రోలు మనోరంజని దర్శించి దాని పునర్నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహాయం అందే విధముగా కృషి చేస్తానని హామీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ నాయకులు మల్లెల రాజు , పాస్టర్ డేనియల్ బెల్లంకొండ, చేబ్రోలు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ మార్క్ పాల్గొన్నారు.

## రెండు లక్షలు ఆర్థిక సహాయం అందజేసిన సినిమా హీరో ప్రభాస్



కారంపూడి... మార్చ్14.. ప్రజా పాలన.... ప్రతినిధి :ఇటీవల కారంపూడిలో పల్నాడు ఐమాక్స్ సినిమా హాల్ వద్ద హీరో ప్రభాస్ సినిమా రిలీజ్ సందర్భంగా బ్యానర్ కడుతూ విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన ప్రభాస్ అభిమాని చల్లా కోటేశ్వరరావు కుటుంబానికి సినీ హీరో ప్రభాస్ రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ మేరకు మృతుని భార్య పిచ్చమ్మ బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం జరిగింది. చల్ల కోటేశ్వరరావు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో కారంపూడి మండలం ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షుడు అనిల్, మరియు డిస్ట్రిబ్యూటర్లు హీరో ప్రభాస్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడంతో చెల్లించిన హీరో ప్రభాస్ రెండు లక్షల రూపాయలను అందజేయడం జరిగింది.మృతుడి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని ఈ సందర్భంగా ప్రభాస్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. అభిమాని కుటుంబాన్ని ఆదుకున్న హీరో ప్రభాస్ ను ఆయన అభిమాన సంఘ నాయకులు నాగ, పవన్, శ్రీను నాయక్ గోపి, మల్లి, వంశీ, బాజి,ధన్యవాదాలు తెలిపారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

“మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?“
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 15, మార్చి 2022

## ఈ సంక్షోభానికి అసలు మూలం

ఈరోజు ప్రపంచం మొత్తం పుతిన్ గురించి మాట్లాడుతోంది. కానీ రష్యాలో పాతుకుపోయిన సనాతన మతతత్వమే అసలు సమస్య. కమ్యూనిజం, సోషలిజం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకించడమే కాదు, రష్యన్ సమాజంలోకి సనాతన వ్యతిరేక విలువలను తీసుకొచ్చిన ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని కూడా అక్కడి సనాతన మతం వ్యతిరేకిస్తోంది. ఈ రాజకీయ, ఆధ్యాత్మిక, సామాజిక పునాదే నేడు పుతిన్‌ను ఇలా తయారు చేసింది. ప్రపంచం ఇప్పుడు అఫ్గాన్ తాలిబనిజం, రష్యన్ సనాతనవాదం వంటి పలురకాల మత ఛాందసవాదాలతో తలపడుతోంది. ఈ యుద్ధంలో రష్యా గెలిచి ఉక్రెయినియన్ ప్రజాస్వామ్యాన్ని రద్దు చేసినట్లయితే, ఉదారవాద మత ప్రపంచం తమ ప్రజాస్వామ్యం, లౌకికవాదాల ప్రయోగంలో కొత్త దశలోకి ప్రవేశించక తప్పదు.ఆధునిక కాలాల్లో పాలకవర్గ రాజకీయ శక్తులు తీవ్రమైన మత లేదా మత వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగితేలడం అత్యంత ప్రతికూల పరిణామాలను తీసుకొస్తుంది. రష్యన్ అనుభవం దీన్ని స్పష్టంగా ప్రదర్శిస్తోంది. రష్యాలో కమ్యూనిస్టు దశ సంపూర్ణంగా మత వ్యతిరేకతతో కూడుకుంది. కమ్యూనిస్టు పాలనలో భయంకరమైన బాధలకు గురైన సనాతన చర్చితో ఇప్పుడు పుతిన్ రష్యా ప్రగాఢంగా ముడిపడివుంది. 20వ శతాబ్ది ప్రారంభం నుండి రష్యన్ సమాజం, ప్రభుత్వం- రెండూ మత సమస్యపై అత్యంత తీవ్రమైన వైఖరులను తీసుకున్నాయి. బోల్షివిక్ విప్లవం తర్వాత రష్యాలో మత వ్యతిరేక ప్రచారం ఎంత తీవ్రంగా సాగిందంటే, చర్చికి సంబంధించిన చిహ్నాలు, భవనాలను కూల్చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలు అప్పటికీ మతస్ఫూర్తితో ఉంటున్నందున ప్రజలందరూ నాస్తికత్వాన్ని పాటించాలని కమ్యూనిస్టులు భావించేవారు. ఇప్పుడు రష్యన్ అధ్యక్షుడు పుతిన్... మతాచరణను రాజ్యవిధానంగా నమ్మాలని ప్రజలను బలవంతపెడుతున్నారు. రష్యన్ సనాతన చర్చి ప్రామాణికమైన పితృస్వామిక వ్యవస్థ నేతృత్వంలో ఉండేది. ఇది రోమన్ కేథలిక్ మతతత్వానికి భిన్నమైనది. అందుకే పుతిన్ నిరంకుశ వ్యవస్థను పూర్తిగా సమర్థించడం, ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని బలపర్చడమే కాకుండా యుద్ధానికి అవసరమైన బలగాలను కూడా ఇది సమీకరించింది. రష్యన్ చరిత్ర, జాతీయత పట్ల సనాతన చర్చి వ్యాఖ్యానం సరిగ్గా ఇతర ఆధ్యాత్మిక మతతత్వాలను అచ్చుగుద్దేలా ఉంటుంది. మతం అనేది జాతిని నిర్వచించే కీలక వనరుగా మారిపోయినప్పుడు ప్రతి అంశంలోనూ ఛాందసవాదం పాతుకుపోతుంది. రష్యాలో ఉక్రెయిన్ భాగమని రష్యన్ సనాతన మతబోధకులు నమ్ముతారు. ఎందుకంటే రష్యన్ సనాతన చర్చి ప్రస్తుత ఉక్రెయిన్ ప్రాంతంలో 10వ శతాబ్దంలో పుట్టింది. సెయింట్ ఆండ్రూస్ కీవన్ రస్ ప్రాంతంలో తొలి చర్చిని నెలకొల్పినట్లు చెబుతారు. అదే ఇప్పుడు ఉక్రెయిన్ రాజధాని కీవ్ పేరుతో చలామణిలో ఉంది. రష్యా, ఉక్రెయిన్, బెలారస్‌లను సనాతన అఖండ రష్యాగా చెప్పేవారు. దీనికీ... ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను సనాతన హిందూ ప్రాంతాలుగా గుర్తిస్తూ అఖండ భారత్ గురించి ఆరెస్సెస్ నేతలు చెప్పేదానికీ ఏమాత్రం వ్యత్యాసం లేదు. సోవియట్ యూనియన్ శాంతియుతంగా విచ్ఛిన్నమైపోవడం ఆమోదించకూడదనీ, కనీసం సనాతన చర్చి కేంద్రంగా ఉన్న రష్యాను ఎలాగైనా సరే మళ్లీ ఐక్యపర్చాలనీ భావిస్తున్న సనాతన మతబోధకుల నుండి పుతిన్ ఈ థియరీని తీసుకొచ్చారు. సనాతన చర్చిలో కూడా అసమ్మతివాదులు యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారు కానీ చాలావరకు సనాతన నేతలు పుతిన్‌తో ఉంటున్నారు. ఈ రోజు ప్రపంచం మొత్తంగా పుతిన్ గురించి మాట్లాడుతోంది కానీ సమస్య ఒక్క పుతిన్ మాత్రమే కాదు. మొత్తం సనాతన మతతత్వానికి చెందిన మత జాతీయతే అసలు సమస్య. రోమన్ కేథలిక్ చర్చితో సనాతన రష్యన్ చర్చి విభేదించడంలో కొన్ని మౌలిక సమస్యలు ఉన్నాయి. అలాగే పశ్చిమాన ప్రొటెస్టెంట్ చర్చితో ఇంకా ఎక్కువ సమస్యలు ఉన్నాయి. సనాతన చర్చి మద్దతుతో పుతిన్ రష్యాకు ఎదురులేని నేతగా మారిన తర్వాత రష్యాలోని రోమన్ కేథలిక్కులపై హింసాత్మకంగా దాడి చేయడం మొదలైంది. గర్భస్రావాలపై, స్వలింగ వివాహాలపై రోమన్ చర్చి కాస్త ఉదారవాద దృక్పథం తీసుకోవడమే కాకుండా ఉదారవాద డ్రెస్ కోడ్‌ను కూడా పాటిస్తూ వచ్చింది. దీంతో ఇవన్నీ పాశ్చాత్య ప్రపంచ ఆధునికానంతర దశలో చొచ్చుకువచ్చిన అనైతిక విధానాలుగా సనాతన చర్చి భావించేది. పాశ్చాత్య ఉదారవాదులను సనాతనవాద రష్యన్లు తమ శత్రువులుగా భావించేవారు. అయితే రష్యన్లు ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకిస్తున్నారని దీని అర్థం కాదు. కమ్యూనిస్టు దశలో శ్రామికవర్గ నియంతృత్వ భావన రష్యన్ ప్రజల మనస్తత్వంపై ప్రతికూల ప్రభావం కలిగించింది. కమ్యూనిస్టు పాలనలో వారి అనుభవం వల్ల కావచ్చు. ప్రత్యేకించి సనాతన భావాలు కలిగినవారు సనాతన నిరంకుశ రాజకీయ పాలననే గట్టిగా విశ్వసిస్తున్నారు. నేటి రష్యాను ఆధ్యాత్మిక రాజ్యంగా మనం పిలవలేనప్పటికీ పుతిన్ వంటి స్వార్థ కాంక్షగల పాలకులు ఇలాంటి సనాతన వాతావరణాన్ని క్రమేపీ ఆధ్యాత్మిక నిరంకుశత్వంలోకి సులువుగా తీసుకుపోతారు. ఉదారవాదం, లౌకికవాదం రెండూ ప్రమాదకరమైన సిద్ధాంతాలని రష్యన్ సనాతనవాదులు నమ్ముతున్నారు. కమ్యూనిజం, సోషలిజం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకించడమే కాదు, రష్యన్ సమాజంలోకి సనాతన వ్యతిరేక విలువలను తీసుకొచ్చిన ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని కూడా సనాతన చర్చి వ్యతిరేకిస్తోంది. పుతిన్ మితవాద నిరంకుశత్వం చాలా ఉపయోగకరమని ఇలాంటి జాతీయవాద ప్రాపంచిక దృక్పథాలు భావిస్తున్నాయి. తమ పొరుగున ఉన్న ఉక్రెయినియన్ ప్రజాస్వామ్యం తమ మితవాద, లాంఛనప్రాయమైన ఎన్నికలతో కూడిన నిరంకుశత్వంపై తీవ్ర ప్రభావం చూపుతుందని సనాతన చర్చి భావిస్తోంది. చైనా తరహా మార్కెట్ కమ్యూనిజాన్ని రష్యన్లు కోరుకోవడం లేదు. కమ్యూనిస్టు వ్యవస్థలు ప్రజల ఆధ్యాత్మిక స్వయంప్రతిపత్తిని నిర్మూలించడమే కాకుండా ప్రజాజీవితంలోని ప్రతి అంశాన్ని ప్రభుత్వం నిర్దేశిస్తూ రావడంతో... ప్రభుత్వమూ, మతమూ ఒకటిగా కలిసిపోయి ఉండే తరహా నియంతృత్వాన్ని రష్యన్ సనాతనవాదులు కోరుకుంటున్నారు. ప్రభుత్వాన్ని, మతాన్ని విడదీయడానికి ఆస్కారమే లేని ఈ వ్యవస్థే పుతిన్‌ను సంపూర్ణంగా బలపర్చింది. చాలావరకు ముస్లిం దేశాలు కూడా ఇలాంటి ఆధ్యాత్మిక నిరంకుశ రాజ్యవ్యవస్థలలోనే నడుస్తుంటాయి. కానీ ఇవి లౌకికవాదంతో ఘర్షణ పడవు. అఫ్గాన్ తాలిబనిజం ఒక్కటే అత్యంత తీవ్రరూపంలోకి మళ్లింది. మతం, రాజ్యవ్యవస్థ కలగలిసిన నిరంకుశత్వం... విభిన్న సామాజిక, రాజకీయ వ్యవస్థలను కొనసాగించదలుస్తున్న పొరుగుదేశాలతో యుద్ధాలు కోరుకుంటుంది. సోషలిస్టు వ్యవస్థలు కుప్పకూలిన తర్వాత ప్రపంచం తిరిగి సోషలిస్టు పూర్వ ఘర్షణల స్థాయికి చేరుకుంది. రష్యాలో ప్రజాస్వామిక సంక్షేమ జాతీయవాదం కాకుండా ఆధ్యాత్మిక జాతీయవాదమే జాతి కార్యాచరణను నిర్ణయిస్తోంది. పాశ్చాత్య ప్రపంచం రష్యాను ఒక ధూర్తదేశంగా వర్ణిస్తున్నప్పటికీ తమపై ఈ ముద్రను ఆధ్యాత్మిక జాతీయవాదం లెక్కచేయదు. క్రిస్టియన్ ప్రపంచంలో ఈ దిశను రష్యా ఇప్పుడు చూపిస్తున్నట్లుంది. ఉక్రెయిన్ కూడా ప్రభుత్వాన్ని, చర్చిని నామమాత్రంగా మాత్రమే విడదీసే ప్రజాస్వామిక నమూనాను ఆమోదించే సనాతన క్రిస్టియానిటీని కలిగి ఉన్నది కనుక ఈ యుద్ధంలో ఏం జరగబోతుందనేది వేచి చూడాలి.ప్రపంచం ఇప్పుడు అఫ్గాన్ తాలిబనిజం, రష్యన్ సనాతనవాదం వంటి పలురకాల ఆధ్యాత్మిక ఛాందసవాదాలతో తలపడుతోంది. భారతదేశంలో హిందుత్వశక్తులు పదేపదే తాము ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నామనీ, రాజ్యాంగ పరిధిలో నడుస్తున్నామనీ చెప్పుకుంటున్నప్పటికీ, మతపరమైన ఛాందసవాదం ఈ శక్తులను ఏవైపునకు తీసుకుపోతుందనేది చెప్పలేం. మతమనేది ప్రభుత్వ పాలనతో కలిసిపోయాక, ఒక పాలకుడు జీవితకాల పాలకుడిగా మారాలని అభిప్రాయానికి వచ్చాక, మతపర శక్తులు పౌరసమాజాన్ని దూకుడుగా నియంత్రిస్తాయి. ఎన్నికల వ్యవస్థను కూడా తారుమారు చేసినప్పుడు ఏ వ్యవస్థ అయినా నియంతృత్వంలోకి వెళ్లి తీరుతుంది. ఈ యుద్ధంలో రష్యా గెలిచి ఉక్రెయినియన్ ప్రజాస్వామ్యాన్ని రద్దు చేసినట్లయితే, క్రిస్టియన్ ప్రపంచం తమ జాతీయవాదం, ప్రజాస్వామ్యం, లౌకికవాద తత్వాల ప్రయోగంలో కొత్త దశలోకి ప్రవేశించడం ఖాయం.

# పూలే అంబేద్కర్ కలల స్వప్నం... బహుజన రాజ్యాధికార మార్గదర్శి... సామ్రాట్ మాన్యవర్ కాన్షీరాం



అంబేద్కర్ వారసుడిగా కాన్షీరాంకు రాజ్యాధికార సాధనలో అగ్రస్థానం కల్పించవచ్చు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, దానిలో అంతర్లీనంగా నిర్మితమైయున్న ఫూలే ఐడియాలజీని కలిపితేనే కాన్షీరాం మెథడాలజీ. "ఓట్లు మావి సీట్లు మీకా, ఇకపై చెల్లదు ఇకపై చెల్లదు" అనే నినాదంతో ఉత్తరప్రదేశ్ వేదికగా అగ్రకుల, బ్రహ్మణ వాద పెట్టుబడిదారీ ఆధిపత్య వర్గాలకు కాన్షీరాం సవాల్ విసిరాడు తరతరాల బానిసత్వంలో మగ్గిపోయిన వారి మాటకు విలువ లేదు, తనువుకు తాహతు లేదు, అంతిమంగా బ్రతుకుకి భరోసా లేదు. మహాత్మా జ్యోతిబాఫూలే సామాజిక సమానత్వం, సామాజిక ప్రజాస్వామ్యం అను నినాదాలతో దళిత, బహుజన వర్గాలను సంఘటితం చేసి, విద్య ద్వారా జ్ఞానం కలుగుతుందని, జ్ఞానం ద్వారా చైతన్యవంతులమై సమాజగతి తెలుసుకొని మన స్థితిని మార్చుకునే అవకాశం ఉంటుందని, పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. ఎన్నో అవమానాలకు, వెలివేతలకు గురైనప్పటికి మొక్కవోని ధైర్యంతో, తన సహచరి, సావిత్రిబాయి ఫూలే భాగస్వామ్యంతో మహిళల్లో కూడా చైతన్యం తీసుకువచ్చి రాజ్యాధికార సాధనకు మొదటి మెట్టు వేసారు. బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత, బహుజన జాతికి ఒక మార్గదర్శకుడు.రాజ్యాధికార సాధనకు చట్టం రూపం తీసుకువచ్చి మనుషులమన్న స్పృహ లేని మనలో ఉత్తేజితమైన మేధోపరమైన ప్రపంచస్థాయి ఆలోచనా విధానాన్ని అందిస్తూ తన ప్రసంగాల ద్వారా, రచనల ద్వారా జాతిని సంఘటితపరచి, చైతన్య వంతులను చేసి, రాజ్యాధికారవే "మాస్టర్ కీ" అని నినదించి, రాజ్యాధికార సాధన చక్రాలను వెూసే బృహత్తర కార్యక్రమాన్ని మనకందించారు. భారతదేశ రాజ్యాంగాన్ని రచించి అందులో దళిత, బహుజన వర్గాల హక్కులకు చట్టాలను రూపొందించి, సూత్రాలను, ప్రాథమిక హక్కులను పొందుపరిచారు. దాని ద్వారా దేశంలో మనకంటూ ఒక స్థితిని కల్పించారు. అయితే అంబేద్కర్ తదనంతరం ఆయన ఆలోచనా విధానాన్ని సరిగా అర్థం చేసుకోలేక, ఆయన వంటి బలమైన మేధావి నాయకుడు లేక దళిత, బహుజన వర్గాల్లో మళ్లీ పిరికితనపు ఆలోచనలు వచ్చి రాజ్యాధికార సాధన చక్రాలను ఆపివేసారు. రాజకీయంగా భుక్తి కోసం, ఉనికి కోసం వివిధ పార్టీలకు చెంచాలుగా మారి, దళిత, బహుజన జాతి గౌరవాన్ని తాకట్టుపెట్టారు. కాని వాటన్నింటిని ఛేదించడానికి, అంబేద్కర్ ఆలోచనా విధానానికి తన ఆచరణను కలిపి రాజ్యాధికారాన్ని సాధించాడు మాన్యశ్రీ కాన్షీరాం. "ఓట్లు మావి సీట్లు మీకా, ఇకపై చెల్లదు ఇకపై చెల్లదు" అనే నినాదంతో ఉత్తరప్రదేశ్ వేదికగా అగ్రకుల, బ్రహ్మణ వాద పెట్టుబడిదారీ ఆధిపత్య వర్గాలకు కాన్షీరాం సవాల్ విసిరాడు.బహుజన సమాజ్ పార్టీ నిర్మాత కాన్షిరామ్ సిక్కు చమార్ కులస్తులైన తేల్సింగ్, బిషన్సింగ్ కౌర్‌లకు మార్చి 15, 1934 పంజాబ్ రాష్ట్రంలో రోపార్ జిల్లా కావాస్పూర్ గ్రామంలోజన్మించాడు. తన 31వ ఏటనే అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన ' గ్రంథం ద్వారా ప్రేరేపితుడయ్యాడు. తన తల్లికి ముప్పైపేజీల ఉత్తరం రాస్తూ 'ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాను. నా కోసం మీరు వెతకవద్దు' అంటూ బయటికి వెళ్లి, చనిపోయే వరకు తిరిగి ఇంటికి వెళ్లలేదు. 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడు. 'ఒక ఓటు-ఒక నోటు' అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. "కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని" నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటుకు, అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను ఉసిగొల్పాడు. భారతదేశంలో తొలి దళిత మహిళ ముఖ్యమంత్రిగా కుమారి మాయావతిని చేశాడు. రాజకీయ పునర్నిర్మాణం లేకుండా ఎటువంటి సాంస్కృతిక పునర్నిర్మాణం సాధ్యంకాదన్న డా బీఆర్ అంబేత్కర్ సూత్రీకరణను మనస్సాక్షిగా విశ్వసించి ఆ ఆశయ సాధనకోసం జీవితకాలం వెచ్చించినవాడు కాన్షిరామ్. రాజకీయాధికారమనే "మాస్టర్ కీ" సకల సమస్యలకు పరిష్కారమని భావించిన అంబేద్కర్ కలల సౌధం నిర్మించాలనుకున్నాడు కాన్షిరామ్. లక్ష్య సాధనలో సైంటిస్ట్ , సోషల్ సైంటిస్ట్ గా మారిపోయాడు..రక్తపు బొట్టు నేలరాలకుండానే భారతదేశంలో బ్యాలెట్ పద్ధతిలో రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించాడు. "ఈ దేశానికీ కాబోయే పాలకులం, నోట్ల రాజ్యాన్ని చెరిపి ఓట్ల రాజ్యం స్థాపించడం మనకర్తవ్యం అనే స్పృహను కల్పించాడు."ఆత్మగౌరవం, సమానత్వం, కుల రహిత సమాజం కొరకు పోరాటం నడిపాడు. ఒక్కడిగా మొదలై, 25 మందితో మొదటి సమావేశంతో కదిలి లక్నోలో 25 లక్షల మంది ప్రజలతో బహుజన మహా సభలు నడిపించాడు. రెండు పాదాలు- రెండు చక్రాల (కాళ్లు, సైకిల్ )తో భారతదేశమంతటా పర్యటించి, సామాజిక చైతన్య ఉద్యమం నడిపించాడు. సాంస్కృతిక ఉద్యమానికి తెరలేపారు. సామాజిక విప్లవకారులైన గౌతమ బుద్ధుడు, మహాత్మాజ్యోతిరావు పూలే, సంత్ రవిదాస్, ఛత్రపతి సాహుమహారాజ్, డా బీఆర్ అంబేత్కర్, పెరియార్ రామస్వామి, నారాయణగు రు, సావిత్రీబాయి పూలే జీవిత చరి త్రలు, వారి త్యాగాలను గురించి ప్రజల మధ్య చర్చించే వారు. దేశానికి కావల సింది వక్తలు కాదు సమీకరించేవారు కావాలని నొక్కి చెప్పేవారు.దళిత బహుజనుల విముక్తికి పరిష్కారం రాజ్యాధికారమేనని నమ్మాడు. లక్ష్య సాధనకు ఉద్యోగం ఆటంకంగా ఉందని భావించి సైంటిస్ట్ ఉద్యోగం వదిలేసాడు. కరపత్రాలు చేతబట్టుకుని పల్లెలవైపు నడిచాడు. కాన్షిరామ్ గారి రాజకీయ పోరాటానికి ఢిల్లీ వేదికయ్యింది. కాన్షిరామ్ దృష్టి ఢిల్లీ పీఠం మీదనే ఉండేది. కాబట్టి సైకిల్ యాత్రలు ఎక్కడ నుంచి మొదలుపెట్టినప్పటికీ చేరుకునేది ఢిల్లీకే. ఉద్యమానికి అవసరమైన నిధులకోసం ఉద్యోగులను సమీకరించాడు. వారితో బామ్ సెఫ్‌ను 1978లో ప్రారంభించాడు. "నీవు జన్మించిన సమాజానికి బదులుగా కొంత ఇవ్వు" అనే నినాదంతో సుమారు 20 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉద్యోగులను సమీకరించాడు. చెప్పులుకుట్టేవారు మొదలుకొని ఉన్నతాధికారుల వరకు నెలజీతంలో నుంచి, రోజువారీ పనిలో నుండి కొంత దాచిపెట్టి ఇచ్చిన డబ్బును సమీకరించాడు. దళిత్ శోషిత సమాజ్ సంఘర్షణ సమితిని 1981లో ప్రారంభించి బహుజనులందరిని ఏకం చేసాడు. అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14 , 1984 లో బహుజన సమాజ్ పార్టీ అనే రాజకీయ పార్టీని రూపొందించి, బహుజనులకు రాజ్యాధికార దిశను కల్పించాడు.

బహుజన రాజ్యాధికారం అనే సమరంలో కార్యకర్తలు నిజాయితీ పరులుగా, ప్రజలకు విధేయులుగా ఉండాలని చెప్పేవారు. ఎప్పుడు కూడా ఎవరికి లొంగిపోకూడదని నొక్కి చెప్పేవారు.విధేయత, లొంగిపోవడం వేరు వేరు అర్థాలు. విధేయత అనేది ప్రజలపట్ల నిబద్ధత కాగా లొంగి ఉండటం బానిసత్వం అని అనేవారు. కాన్షిరామ్ మాటలతో పాటు ఆచరణకు ప్రాధాన్యతనిచ్చేవాడు. ఈ సమాజానికి కావలసింది త్యాగధనులు అని అనేవాడు. ప్యాంటు చొక్కా వేసుకునీ, విజ్ఞానవంతులు పల్లెలకు వెళ్లి తమ సమాజమును ఏకం చేయాలనీ కాన్షిరామ్ ఆచరించి చూపించరు ఆ మహనీయుని అడుగుజాడల్లో బహుజనులు అందరూ నడిచిన రోజే ఈ దేశంలో బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుంది ఇదే మహనీయునికి మనం ఇచ్చే నిజమైన నివాళి

**రవివర్మ పాలడుగు**
**9704722470**

## బాల్యమెంత బంగారం!



కారుతున్న ముక్కు..
తుడుచుకున్న కొంగు
జారుతున్న చెడ్డీ.. చుట్టుకున్న వోణి
మట్టి కౌగిళ్ళు.. ఆడుకునే బొమ్మలు
చందమామ కథలు.. గోరుముద్దలు
జోల పాటలు.. హాయి నిద్రలు
ఎంత మధురమో బాల్యం!

తాత కంచంలో తిన్న పచ్చడి ముద్దలూ..
పెరుగన్నంలో నంజుకున్న ఆవకాయ బద్దలు
అమ్మమ్మ పక్క తడిపిన గుర్తులూ..
ఇంటి పందిట్లో గోలీల ఆటలు
వీధి వాకిట్లో గోడుంబిళ్ల ముచ్చట్లూ
పెద్దోళ్ళందరు చదివిన తిట్ల దండకాలు
కొబ్బరాకు బూరలూ.. అలుపు లేని నోళ్లు
కోతి కొమ్మచ్చులూ వీపుపై మోగిన దరువులు

చెప్పుల్లేని కాళ్ళూ.. ఎండలో నుంచున్న గుర్తులు
వంగుళ్ళూ దూకుళ్ళూ.. పగిలిన మోకాళ్ళు
సూర్యునితో ఆటలూ చంద్రునితో పోటీలు
కాదేదీ అప్పుడసాధ్యం!

బడిగంట మోగాక...
బ్లాక్ బోర్డు బాల్యంలో.. ఈత బెత్తం హడావిడి
కాగితం పడవలూ.. కాకిఎంగిళ్లు
తుంటరి పనులూ.. తిట్ల తలంట్లు
అరమరికల్లేని నేస్తాలూ.. కొలమానం తెలియని ప్రేమలు
వేసవి సెలవలూ.. మల్లెపూల జడలు
ఎన్నెన్నో మధురాలు!

బాల్యాన్ని తరిమిన కౌమారం
నేనున్నానన్న యవ్వనం
తరుముకొచ్చే వృద్ధాప్యం
దశలు, దశాబ్దాలెన్ని దాటినా
తలుచుకున్న ప్రతిసారీ తరిగిపోని జ్ఞాపకం
బాల్యమెంత బంగారం
మళ్ళీ మళ్ళీ పుట్టాలనిపించేలా..!

**- కోడే యామినీదేవి**

## నీవు - నేను



నేనైన నేను
నీవు కాని నీతో మాట్లాడుతున్నాను
కొంత అర్థమయ్యి, కొంత అర్థంకాక
కనబడే నీకు
పూర్తి అర్థాన్నిచ్చే వాక్యంలాగా
వినబడుతుంటాను
అపుడే కనిపించి, అపుడే మాయమయ్యే
ప్రశ్నలాంటి నీ దృశ్యానికి
జవాబు లాంటి అద్దంలా
కనబడుతుంటాను

అది అలా ప్రారంభమైందని
అలాగే కొనసాగుతుందని
ఇది ఇలా ముగిసిపోయిందని
నువు నిరాశతో ఊగిసలాడినప్పుడు
కాస్త ఊరటనిచ్చే ఉత్సాహంలాగా
నీలోకి తొంగిచూస్తుంటాను

చూస్తున్నది కనబడడం లేదని
చెబుతున్నది వినబడడం లేదని
చదువుతున్నది అర్థం కావట్లేదని
నువ్వు అసహనాన్ని అలుకుగా
అంతటా చల్లినప్పుడు
నీ బతుకు వాకిలి ముందు
చిరునవ్వుల ముగ్గులా పరచుకుంటాను

మంచుతో పేరుకున్న నీ మౌనానికి
నిప్పులాంటి వ్యాఖ్యానాలు చేస్తుంటాను
నీ పిచ్చి వైరాగ్యానికి
ముగింపు వాక్యాలు రాస్తుంటాను

మసి పూయబడ్డ నీ మనసు కళ్ళు
తెరుచుకున్నప్పుడుజి
నీకు.. నీవే నేనులా కనబడతాను
నీవు నీవుగా నిఖార్సయిన మనిషిలా
నిటారుగా నిలబడినప్పుడు..
నీలోని నేను నీవైన నన్ను
హాయిగా చూసుకుంటాను

**- తిరునగరి శరత్ చంద్ర**

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన బీ ద ఛేంజ్



వినుకొండ మార్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి ): నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం గంగుపల్లి తండా గ్రామంలో నిన్న ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించి మూడు పూరిళ్ళు పూర్తిగా దగ్ధం అయ్యి కట్టుబట్టలతో మిగిలిన వైనం తెలిసిందే.ఆపద సంభవించిన సంగతి తెలుసుకున్న బీదఛేంజ్ స్వచ్ఛంధ సేవా సంస్థ నిర్వాహకులు హుటాహుటిన ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులకు అండగా నిలిచి ఆపద్భాంధవులు అయ్యారు.నిన్న బొల్లాపల్లి మండలంలో గంగుపల్లి తండా గ్రామంలో మూడు పురిళ్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి కాలిపోయిన వారి ఇళ్ళు.. మెరాజోతు రమణ నాయక్(రాములు), మెరాజోతు వెంకటేష్ నాయక్,మెరాజోత్ రమణ నాయక్ లకు ఈ రోజు బీ ద చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వంటసామగ్రి,బట్టలు, కూరగాయలు మరియు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాపసాని సురేష్,చిన్నకొండ మల్లికార్జునరెడ్డి, కోర్ని విజయభాస్కర్ , తమ్మినేని బ్రహ్మారెడ్డి, మస్తాన్ నాయక్, మరియు గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.

## ప్రజలను నాటుసారాకు బలి చెయ్యోద్దు



కొత్త పేట (ప్రజాపాలన ప్రతినిధి) :అక్రమ మద్యం, నాటుసారా విక్రయాలను అరికట్టాలని కోరుతూ కొత్తపేట మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో కొత్తపేట ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ కార్యాలయంలో వినతి పత్రం అందించిన టీడీపీ నేతలు.జంగారెడ్డి గూడెంలో నాటుసారా కారణంగా 17 మంది మృత్యువాత పడటానికి రాష్ట్ర ప్రభుత్వం భాధ్యత వహించాలని, కొత్తపేట డివిజను పరిధిలో అక్రమ మద్యం, నాటుసారా విక్రయాలపై కఠిన చర్యలు కోరుతూ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు ఆదేశాలు మేరకు మండల టీడీపీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులుకు వినతి పత్రం అందించారు...కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి, జిల్లా టీడీపీ కార్యదర్శి యల్లమిల్లి జగన్మోహనరావు, పార్లమెంటు అధికార ప్రతినిధి మిద్దే ఆదినారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు, టీఎన్టీయూసి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అద్దంకి చంటిబాబు, సీనియర్ నాయకులు బూసి విష్ణు మూర్తి, బండారు వీరన్నకాపు, ముత్యాల చినస్వామి, అన్యం మునేశ్వరావు,రాజు, పెనుమళ్ళ అన్నవరం, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి పాల్గొన్నారు.

## మధ్యాహ్న బోజన ఏజెన్సీ కార్మికులు అక్రమ అరెస్టు లను నిలుపుదల చేయాలి: సిఐటియు



నందిగామ మార్చ్ 14 ప్రజాపాలన ప్రతినిధి:మధ్యా హ్న బోజన ఏజెన్సీ కార్మికులు అక్రమ అరెస్ట లను తక్షణవే నిలుపుదల చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కటారపు గోపాల్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారుసోమవారం మధ్యాహ్న బోజన ఏజెన్సీ కార్మి కుల అక్రమ అరెస్టు లు నిరసిస్తూ నందిగామ పోలీసు స్టేషన్ వద్ద నిరసన చేశారు.ఈసందర్భంగా ఏజెన్సీ కా ర్మికులు మాట్లాడుతూమా స్వంత వూరి బడిలో చదు వుకునే విద్యార్థులను, సొంత బిడ్డల చూసుకుంటూ వారికి ఆరోగ్యంగా ఉంటీన్నామని, భాగా చదువు కొని ప్రయోజకులు అవ్వాలని మేము నష్టపోతున్న వారికి భోజనం పెడుతున్నామని, ఇంతా చేస్తున్న తమ సమ స్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా, పైగా మేము స మస్యలను కలెక్టర్ కు చెప్పుకునేందుకు సోమవారం నాడు ఛలో విజయవాకు పోతుంటే పోలీసుల చేత దారుణంగా అరెస్టులు చేయించి స్టేషన్లో కూర్చో బెట్టా రని నందిగామ పోలీస్ స్టేషన్లో మీడియా ముందు మండల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహక మ హి ళా ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అతి తక్కువ జీ తానికి పని చేస్తుంది రాష్ట్ర వ్యాప్తంగా తామేనని, గ తంలో కంటే నేడు నిత్యావసర వస్తువుల ధరలు భగ్గు మంటున్నయని, అయిన ప్రభుత్వం ఒక విద్యార్థికి కేవలం రూ. 5/ మాత్రమేనని, తమకు మాత్రం విద్యా ర్థికి రూ. 10/ ఖర్చు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా తాము విద్యార్థులకు ఎలాంటి లో టుపాట్లు లేకుండా భోజనం అందిస్తున్నామన్నారు.

## ఏపీ బులియన్ గోల్డ్ సిల్వర్ అండ్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



గుంటూరు.మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి :ది ఏ.పి. బులియన్ గోల్డ్ సిల్వర్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ ఎనిమిదవ ( 8 ) రాష్ట్ర కార్యవర్గ సమావేశమును 13-03-2022 ఆదివారం నెల్లూరు నగరం , కన్వెన్షన్ హాల్ , మద్రాసు బస్టాండ్ దగ్గర , నందు జరిగినది . సమావేశమునకు ముఖ్య అతిథిలుగా , రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి విజయకుమార్ , రాష్ట్ర ఛీఫ్ ఆర్గనైజర్ శాంతిలాల్ జైన్ , రాష్ట్ర ముఖ్య కార్యదర్శి జుజ్జూరు కోటేశ్వర రావు , జోనల్ కన్వీనర్లు మరియు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. వీరు జ్యోతి ప్రజ్వలన గావించి సభను ప్రారంభించినారు .ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం , గత సంవత్సరంలో కరోనా వలన అసోసియేషన్ మీటింగ్ జరగలేదు , కావున ఈ సమావేశంలో సభ్యుల కోసం లేటెస్ట్ గా బడ్జట్ వచ్చిన తర్వాత ఇనకంటాక్స్ , జి.యస్ , టీ గురించి సభ్యులకు పూర్తి వివరాలు తెలియజేయదానికి మరియు హెచ్.యూ.ఐ. డీ. హాల్ మార్కింగ్ పూర్తిగా తెలుగులో అర్థమయ్యే విధంగా మరియు ప్రతి ఒక్క సభ్యునిసందేహాలకు సమాధానాలు ప్రముఖ ఆడిటర్ రాహుల్ , చార్టర్డ్ అకౌంటెంట్ చే నివృర్తి చేయడం జరిగినది . ఈ సమావేశమునకు , నెల్లూరు డిస్ట్రిక్ట్ బులియన్ అసోసియేషన్ , డి.ప్రభాకర్- ఉపాధ్యక్షులు , ఆర్కాట్ శ్రీనివాసులు- ముఖ్య కార్యదర్శి, కైలాష్ జైన్ - కోశాధికారి మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు. ఆర్యవైశ్య బులియన్ అసోసియేషన్ కు సంబంధించిన అమరా మోహన్ రావు- అధ్యక్షులు, ప్రసన్న ఆంజనేయులు - ముఖ్య కార్యదర్శి, శోభన్ బాబు - కోశాధికారి మరియు కార్యవర్గ సభ్యులు అందరూ హాజరు అయినారు.రాష్ట్ర అసోసియేషన్ కు సంబంధించిన కొన్ని ముఖ్య తీర్మాణములు సభకు విచ్చేసిన సభ్యులు ఏకాభిప్రాయముతో అంగీకరించి ఆమోదం తెలిపారు.

# బొల్లా బ్రహ్మనాయుడుని సన్మానించిన బ్రాహ్మణ సేవా సంఘ పెద్దలు



వినుకొండ: నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘ పెద్దలందరూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ను కలిసి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు బ్రాహ్మణ సంఘ పెద్దలు మాట్లాడుతూ 2022-23 ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ లో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కి సంబంధించి 455.23 కోట్ల రూపాయల బ్రాహ్మణులకు కేటాయించడ మైనది .ఇందులో అర్చకులకు122 కోట్లు మిగిలినవి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కి కేటాయించారు. ఇందుకుగాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కు బ్రాహ్మణులు అందరూ ఎప్పుడూ రుణపడి ఉంటామని , బ్రాహ్మణ హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ఆర్థిక పరిస్థితి, రాష్ట్రంలో కరోనా విలయతాండవం చేస్తుంటే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు నేరుగా అందేలా చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కడే అని, తెలుగుదేశం హయాంలో బ్రాహ్మణులను ఏ విధంగా ఇబ్బంది పెట్టింది .అందరికీ గుర్తుండే ఉంటుంది . ఎన్నో గుళ్ళు కూల్చిన ఘనత, వంశ పారంపర్యం హక్కులు , జీవో 43, జీవో నెంబర్ 65 అమలు చేయకుండా బ్రాహ్మణ ద్వేషి గా ఎన్నో అరాచకాలు చేసిన ఘనత మాజీ సీఎం చంద్ర బాబు నాయుడుకు దక్కుతుంది. ఇకపోతే మన వినుకొండ లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ ను ఎంతో అభివృద్ధి బాటలో నడిపిస్తూ, వినుకొండ చరిత్రలోనే కనీ,వినీ ఎరుగని విధంగా ప్రతినిత్యం మంచినీళ్లు అందరికీ కూడా అందజేన్తా, పిల్లలందరూ ఆడుకోడానికి స్టేడియం , కొండపైకి ఘాట్ రోడ్డు గాని, యన్.యస్.పి. కాలవ కట్ట పక్కన సిమెంట్ రోడ్లు కానీ, ఫ్లై ఓవర్ బ్రిడ్జి లు గాని, అండర్ బ్రిడ్జి గాని, %అంజూ% కాలనీ లోని సైట్ లో, ఫ్రూట్ మార్కెట్, వెజిటేబుల్ మార్కెట్, ఫ్లవర్ మార్కెట్, షాపింగ్ మాల్స్, తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఎన్నో ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి మన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు ఎన్నిసార్లైనా వినుకొండ ఎమ్మెల్యే ఆయన కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు .అలాంటి మంచి మనిషి ఎప్పుడూ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వినుకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం తరఫున ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య స్టేట్ సెక్రటరీ తెలకపల్లి వెంకటేశ్వర్లు( వేల్పూర్ బాబు) అన్నారు. ఈ కార్యక్రమానికి మారేపల్లి అర్చనా మూర్తి , వినుకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ శివాపురం నాగేశ్వరావు , మంత్రి రాజు సత్యనారాయణ , గాలి శ్రీనివాసరావు , బొగ్గరం బుచ్చిరాజు , అన్నాప్రగడ సూరి , భాగవతుల రవికుమార్ , ఎడవల్లి శ్రీనివాస , వేలమూరి శేష సాయి శర్మ , నారాయణం రామ్మోహన్ చార్యులు బ్రదర్స్ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



వేటపాలెం : వేటపాలెం మండలం రామా నగరంలోని రామ మందిరం ఆవరణలో, మొల్ల జయంతి వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.చీరాల నియోజకవర్గ శాలివాహన (కుమ్మరి)సంఘం ఆధ్వర్యంలో, కమిటీ కన్వీనర్, సీనియర్ జర్నలిస్ట్ కొల్లిమర్ల సాంబశివరావు సహకారంతో,విఆర్ఎస్ అండ్ వై ఆర్ ఎన్ ఇంజనీరింగ్ కాలేజి జి ఎం. పట్టాభి దానయ్య అధ్యక్షతన, సంఘం అధ్యక్ష కార్యదర్శులు యర్రవ రపు వెంకట్రావు, మందారపు వెంకయ్య ల పర్యవేక్షణ లో,మహిళా ఆణిముత్యం,తొలి తెలుగు మహిళా కవయిత్రి కుమ్మర మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులు గా హాజరైన ప్రముఖ సీనియర్ న్యాయ వాది సి హెచ్ మస్తాన్ రావు, మాజీ కౌన్సిలర్ కళ్లగుంట అంజమ్మ, ఇతర సంఘ ప్రముఖులు మాట్లాడుతూ,వాల్మీకి రచించిన రామాయణాన్ని (సంస్కృతం నుండి) సరళంగా అందరికి అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోకి, కేవలం 5 రోజుల్లోనే అనువదించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ కుమ్మర్ల ముద్దుబిడ్డ కావటం గర్వంగా ఉందన్నారు.తాను కుమ్మర కేశన్నకు జన్మించిన సంతానాన్ని అని గర్వంగా ప్రకటించుకొన్న మహనీయు రాలు, తమ ఇంటి ఆడపడుచు కుమ్మర మొల్లమాంబ అని సగర్వంగా స్పష్టం చేశారు. శాలివాహన(కుమ్మరి)మహిళలకు సూర్తే గా నిలిచిన, తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల జయంతోత్సవాన్ని,కుమ్మర్లందరూ కలిసి, ఘనంగా జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. శాలివా హన శక సృష్టికర్తల వారసులుగా,చెప్పుకునేందుకు గర్వంగా ఉందన్నారు. తొలుత మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్య క్రమములో చీరాల నియోజకవర్గ శాలివాహన (కుమ్మర్ల) సంఘం అధ్యక్షులు యర్రవర్రపు వెంకట్రావు, సెక్రటరీ మందారపు వెంకయ్య, సంఘ ప్రముఖులు ప్రముఖ న్యాయవాది చాదరాజుపల్లి మస్తాన్ రావు, మాజీకౌన్సిలర్ కళ్ల గుంటఅంజమ్మ, విఆర్యస్ అండ్ వై ఆర్ యన్ ఇంజనీ రింగ్ కాలేజ్ జిఎం.పట్టాభి దానయ్య,ఎఎస్ఐ మందారపు శివవెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఎం.శివ వెంకటేశ్వర్లు, పిఎఫ్ శ్రీనివాసరావు ,లెక్చరర్ నాగేంద్ర బాబు, టీచర్ మందారపు శివ వెంకటేశ్వర్లు,అదితి శ్రీనివాసరావు, యడవల్లి శివ ప్రసాద్,మందారపు చిన బుల్లెయ్య, మందారపు ఆదిశేషు, మందారపు నాగరాజు, మందారపు అంకయ్య,కమిటీ సభ్యులు, పెద్దసంఖ్యలో మహిళలు, సంఘీయులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే టీడీపీ ధ్యేయం



పర్చూరు : మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా,తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ విభాగాన్ని 35మందితో ఆయన ప్రక టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు అనేక సంక్షేమ ,అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత చంద్రబాబు నాయుడు దేనన్నారు. పార్టీ ఆవిరావేం నుంచి మైనారిటీలు తెలుగుదేశం పార్టీకి అండగా వెన్నుదన్నుగా ఉన్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు మైనారిటీ లు ఏకతాటిపైకి వచ్చి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధ్యక్షులు కార్యదర్శులుగా... బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా, బాపట్ల నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ ఖాసీం, ప్రధాన కార్యదర్శిగా పర్చూరు నియోజకవర్గానికి చెం దిన షేక్ హుస్సేన్‌లను నియమించినట్లు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.ఉపాధ్యక్షులుగా ... పర్చూరు షేక్ హుస్సేన్,సంతనూతలపాడు షేక్ అమానుల్లా ,అద్దంకి మొగల్ అబ్దుల్లా అధికార ప్రతినిధులుగా... పర్చూరు షేక్ రఫీ,అద్దంకి ఎస్కే మోషే,రేపల్లె మస్తాన్ షరీఫ్,వేమూరు షేక్ మహమ్మద్ సుభాని,సంతనూతల పాడు బేగ్ ఇస్మాయిల్,బాపట్ల షేక్ మోహి ద్దీన్, చీరాల సయ్యద్ ముతహార్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా...పర్చూరు షేక్ గౌస్,అద్దంకి ఎస్.కె మహబూబ్,రేపల్లె షేక్ మీరా,వేమూరు పటాన్ ఖాసింఖాన్,సంతనూతలపాడు షేక్ మస్తాన్ వలి,చీరాల సయ్యద్ దావూద్,బాపట్ల షేక్ మీరావలి,,కార్యదర్శులుగా..పర్చూరు షేక్ ఖాద ర్,అద్దంకి ఎస్ కే బాజీ,రేపల్లె షేక్ మస్తాన్, వేమూరు షేక్ బాజీ,సంతనూతలపాడు షేక్ అబ్దుల్ హకీం,బాపట్ల సయ్యద్ జునైద్,చీరాల సయ్యద్ మహబూబ్,, బాపట్ల పార్లమెంట్ నియోజక వర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా...రేపల్లె నియోజకవర్గానికి చెందిన షేక్ నాగూర్ భాష, మీడియా కో ఆర్డినేటర్ గా వేమూరు నియోజకవర్గానికి చెందిన షేక్ అబ్దుల్ వాహిద్ లను నియమించినట్లు ఏలూరి తెలిపారు.నియోజ కవర్గ అధ్యక్షులు...బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు నూతనఅధ్యక్షులు నియమించినట్లు పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా యద్దనపూడి మండలానికి చెందిన షేక్ రసూల్, అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎస్ కే అబ్దుల్ హాఫీజ్ ,రేపల్లె నియోజకవర్గ అధ్యక్షుడిగా షేక్ కరీముల్లా, వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా సయ్యద్ సిరాజుద్దీన్, సంత నూతలపాడు నియోజకవర్గ సయ్యద్ రఫీ, బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడిగా బయోగ్రఫీ, చీరాల నియోజకవర్గ అధ్యక్షుడిగా ఓకే మోహిద్దీన్ లను నియమించినట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## అసెంబ్లీలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు తీ రు సిగ్గు చేటు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్: సామినేనిఉదయభాను



అమరావతిమార్చ్ 14 ప్రజాపాలన ప్రతినిధి:సోమవా రం ఉదయం అసెంబ్లీ ప్రాగణంలోని మీడియా పోడి యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్య పేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేనిఉద యభాను మాట్లాడుతూ అసెంబ్లీలో తెలుగుదేశం పా ర్టీ ఎమ్మెల్యేల ప్రవర్తన చూస్తుంటే సభ్య సమాజం ఆ సహ్యించుకునేలా ఉందని,ప్రజాప్రతినిధులు అయి ఉ ండి నియోజకవర్గ సమస్యలు మీద గానీ,రాష్ట్రంలో ప్రజా సమస్యలపై మాట్లాడకుండా కేవలం నిరసనలు తెలుపుతూ సభ సమయాన్ని దుర్వినియోగం చేస్తు న్నారని, మొన్న చూస్తే అసెంబ్లీ మొదటి రోజున స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి గవర్నర్ ప్రసంగం ప్రతులను చించేసి సాక్షాత్తు స్పీకర్ మీద విసిరి వేస్తూ వారు ప్రవ ర్తించిన తీరు రాష్ట్ర ప్రజలందరూ చూసారని, ఇటు వంటి తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని,ప్రతి పక్ష పార్టీ గా ప్రజా సమస్యలను చర్చకు తీసుకుని రావా లని, సమస్యలు మీద సలహాలు సూచనలు ఇవ్వకుం డా విమర్శలు చేయడం ఏంటి అని, ఈరోజు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ నుంచి ప్రజలకు ఇచ్చిన హామీ లను అమలు చేయాలని తాపత్రయం పడుతున్నారు అని, రాష్ట్రానికి ఆదాయం లేకపోయినా సంక్షేమ కా ర్యక్రమాలు ఆగడం లేదని, ఇంకా నుంచి అయిన సభ సమయాన్ని వృధా చేయకుండా ప్రజా సమస్య లపై చర్చించేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని సూచించారు.

## పంచాయతీ సొమ్ముతో పైప్ లైన్లు వేయడం దారుణం



రాజానగరం దివాన్ చెరువు, ప్రజాపాలన ప్రతినిధి:రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామం లోని హరిత కాలనీని అనుకొని తిరిగినీడి రామ్మోహనరావు తమకు చెందిన భూమిలో డి.టి.పీ లే అవుట్ వేసిఉన్నారు. లే అవుట్ లో కరంటు, పైపులైన్లు ల్యాండ్ ఓనర్ వేయించవలిసి ఉండగా స్థానిక దివాన్ చెరువు పంచాయితీ చొరవ తీసుకొని ప్రభుత్వ సొమ్ముతో శిరిగినీడి రామ్మోహనరావు లే అవుట్లో పైపులైన్లు వేస్తున్నట్లుగా తెలియవచ్చిందని హరిత కాలనీ డెవలప్మెంట్ అండ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది. లే అవుట్లో పంచాయితీ అధికారికి, సిబ్బందికి సంబంధించిన వారికి ప్లాట్లు కూడా ఉన్నందున ఇలా చేస్తున్నట్లు స్థానికులకు అనుమానం వ్యక్తం అవుతోందన్నారు. ఇల్లు లేని ఖాళీ ప్లాట్ల వైపు పైపులైన్లు వేయడంలో అంతరార్థం ఏంటో తెలియడం లేదన్నారు. హరిత కాలనీ లో ఉన్న ఓపెన్ స్పేస్ (సామాజిక స్థలాన్ని) లను పంచాయితీకి 15 రోజులలోగా అప్పచెప్పవలిసిందిగా దివాన్ చెరువు పంచాయితీ కార్యదర్శి గత ఏడాది డిసెంబర్ 28న శిరిగినీడి అప్పలస్వామి కుటుంబసభ్యులకు నోటీసు లను ఇచ్చినా ఇప్పటివరకు ఆ ప్రక్రియ ప్రారంభం కాలేదని, పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, కనీసం ఆ ఓపెన్ స్పేసులు వద్ద ఎలాంటి బోర్డులు పెట్టలేదన్నారు. స్థానికంగా చాలాచోట్ల వీధి దీపాలు వెలగడం లేదని, చెత్త ట్రాక్టర్లు సక్రమంగా అన్ని వీధులకు తిరగడం లేదని, హరిత కాలనీలో అనేకమైన నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సరైన రోడ్డులు, డ్రైనేజీలు లేవని దీనిపై అడిగితే ఫండ్స్ లేవంటున్నారని వాపోయారు. ఇలాంటి పరిస్థితులలో ఇంత ఖర్చుతో ఒక డి.టి.సి.పి లే అవుట్లో ప్రభుత్వ ఖర్చుతో ఖాళీ ప్లాట్లకు పైపులైను వేయించవలిసిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు.ఈ విషయంలో సమగ్రమైన దర్యాప్తు జరిపి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడవలిసిందిగా సంబంధిత అధికారులను కోరారు.

## పెద్ద పాలెం లో జగనన్న స్వచ్ఛ సంకల్పం షెడ్లు పరిశీలించిన ఎంపీడీవో దీప్తి



పొన్నూరు మార్చ్14( ప్రజా పాలన ప్రతినిధి) :పల్లె సీమలు పరిశుభ్రంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న స్వచ్ఛ సంకల్పం లో భాగంగా సోమవారం మండల ఎంపిడిఓ అత్తోట దీప్తి పెదపాలెం గ్రామంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం షెడ్లు ను ఏర్పాటు చేసేందుకు స్థలాలు పరిశీలించారు. గ్రామములో చెత్తాచెదారం వ్యర్థాలను ఊరికి దూరంగా వేసి షెడ్లు నిర్మించేందుకు స్థల పరిశీలన చేశారు. త్వరలో కంపోస్ట్ షెడ్లు ను నిర్మించి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామం గా ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో దీప్తి తెలిపారు.

## పొన్నూరు రైతు బజారులో ఆయిల్ అమ్మకాలు ప్రారంభం



పొన్నూరు మార్చ్14( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు రైతు బజార్ లో సన్ ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్లు అమ్మకాలు సోమవారం ప్రారంభం అయినాయని అందరికీ అందుబాటు ధరల్లో అమ్మకాలు జరుగుతున్నాయని ఎస్టేట్ ఆఫీసర్ సురేష్ తెలిపారు. లీటర్ ప్యాకెట్ 178 రూపాయలకే అందిస్తున్నామని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 16 న పొన్నూరులో మెగా రక్తదాన శిబిరం



పొన్నూరు మార్చ్14( ప్రజా పాలన ప్రతినిధి) : నెల 16 మన పొన్నూరు బ్లడ్ డోనర్స్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం ఆధ్వర్యంలోమెగా రక్తదానశిబిరం నిర్వహిస్తున్నామని పొన్నూరు బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు తిరుమల శెట్టి ఉమా శంకర్ తెలిపారు. స్థానిక ఆలపాటి సుబ్బారాయుడు సత్రంలో జరిగే ఈ శిబిరంలో దాతలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.రోజువారీ జీవితంలో రోడ్డు ప్రమాదంలో తలసేమియా రోగులకు. గర్భిణీ స్త్రీలకు కాన్పు సమయంలో రక్తం చాలా అవసరం గా ఉందన్నారు. అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో లేక అనేక మంది మృత్యువాత పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మన పొన్నూరు బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో మార్చి 16వ తేదీన శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భముగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కరోనా వచ్చినవారు నెగిటివ్ వచ్చిన 90 రోజులు తర్వాత రక్తదానం చేయవచ్చు, వ్యాక్సిన్ వేయించుకున్న వారు 15 రోజులు తర్వాత రక్తదానం చేయడానికి అర్హులు కావున ప్రతి ఒక్కరు రక్తదానం చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## దేశాన్ని రక్షించాలంటే కాంగ్రెస్ పార్టీ అవసరం



నరసరావుపేట.మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి : దేశాన్ని రక్షించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అవసరమని, పవన్ కళ్యాణ్ మోసపూరితమైన బి జె పి మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీలోకి రమ్మని ఆహ్వానిస్తున్నట్లు మాజీ రాజ్యసభ సభ్యులు జెడి శీలం అన్నారు. సోమవారం నరసరావుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డి సి సి జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు జె.డి.శీలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడి శీలం మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో బిజెపి దేశ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు . కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పాల్గొన్నానని తెలిపారు. గతంలో పేపర్ పై రాసి నమోదు కార్యక్రమాలు చేపట్టే వారిని ఇప్పుడు ఆన్ లైన్ ద్వారా నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. యువత ముందుకు వచ్చి కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విభజన వలన కాంగ్రెస్ పార్టీ నష్టపోయిందని రెండు రాష్ట్రాల్లో కొంతమంది మోసపూరిత రాజకీయాలతో ఇబ్బందులు పెట్టి పార్టీని నాశనం చేశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రాజధాని లేదని రాజధానిని మూడు ముక్కలు చేస్తున్నారని అన్నారు. పోలవరం కాంగ్రెస్ పార్టీ వల్లనే అయిందని అన్నారు. యుపి లో 403 పూర్తిస్థాయి స్థానాల్లో పోటీ చేశామని బిజెపి గెలుపు కోసం మాయావతి ,తదితర నాయకులు నీచ రాజకీయాలు చేశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇసుక మాఫియా జరుగుతుందని మొదటగా తెలుగుదేశం పార్టీ వారు కిటికీలు తెరిచారని ఇప్పుడు ఉన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలుపులు తీసుకుని దోచుకుంటున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ బిజెపి మాయ మాటలు నమ్మొద్దు అని కాంగ్రెస్ పార్టీ ఆహ్వానిస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓబిసి పార్టీ అని అన్నారు. ఇప్పుడు ఉన్న పార్టీలు ప్రజలకు ఏం చేశారని అన్నారు. గత 70 ఏళ్లుగా ఇందిరాగాంధీ హయాంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పల్నాడు ఇంత అభివృద్ధి చెందిందంటే కాంగ్రెస్ పార్టీ వలననే అని అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయ వతం చేయాలని, గ్రామ స్థాయి నుండి యువత ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్ ఎమ్ భాష, సిదా కృష్ణ , నాగేంద్ర ,స్వర్ణ శ్రీను, సవాని కాసియ్య, కొండలు, బాబి ,భరత్, రవి కిషన్, నియోజవర్గ ఇన్చార్జి లు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా నిలిచిన యువ నాయకుడు బొల్లా గిరిబాబు



వినుకొండ మర్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి ): నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం గంగుపల్లి తండా గ్రామంలో ఆదివారం అగ్ని ప్రమాదం సంభవించి మూడు పూరిళ్ళు పూర్తిగా దగ్ధం కాగా, ఆపద సంభవించిన సంగతి తెలుసుకున్న వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు యువ నాయకులు బొల్లా గిరిబాబు ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులకు అండగా నిలిచి ఆపద్బాంధవులు అయ్యారు. కాలిపోయిన వారి ఇళ్ళు. మెరాజోతు రమణ నాయక్(రాములు), మెరాజోతు వెంకటేష్ నాయక్,మెరాజోత్ రమణ నాయక్ లకు వంటసామగ్రి,బట్టలు, మరియు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల %గ్రూజ , వీగ్రా% మరియు వైస్ %వీగ్రా% ఆ గ్రామ సర్పంచ్, లతో పాటు గా మండల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గారు, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ గారు, మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి: భాజాపా కిసాన్ మోర్చా



కావలి మార్చి 14ప్రజాపాలన ప్రతినిధి : మండల పరిధిలోని రైతులకు మద్దతు ధర కల్పించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం వెంటనే పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అల్లూరు బస్టాండ్ సెంటర్ దగ్గర నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం తహశీల్దార్ కి మండల అధ్యక్షులు కన్యాపూరి శ్రీనివాసులు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు కూనపరెడ్డి సత్యం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కన్యాపూరి శ్రీనివాసులు మాట్లాడుతూ మోడి నేతృత్వంలోని భాజాపా, రైతు పక్షపాతి ప్రభుత్వం అని కేంద్రంలో మోడి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా , క్షేత్ర స్తాయిలో రైతులకు అందిచడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్ నారాయణ ,ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్ళూరు నవీన్ కుమార్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు అల్లూరు మండల ఇన్ చార్జ్ యశ్వంత్ సింగ్ , కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవళ్ల హరిప్రసాద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పి .మధురెడ్డి జిల్లా కార్యదర్శి మల్లిఖార్జున సింగ్ , ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్ళూరు నవీన్ కుమార్, జిల్లా అధ్యక్షులు దర్శిగుంట వాసు, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కత్తులు కిరణ్ పాల్గొన్నారు.

## కరాటే పోటీలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి14: కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో కటా విభాగంలో చెన్నై నగరంలో జరిగిన ఆలిండియా కరాటే పోటీల్లో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ఫైటర్లు అద్భుత ప్రతిభ చూపారు. పోటీల్లో పాల్గొన్న 18 ఫైట్లలో ముగ్గురు బంగారు పతకాలు, ముగ్గురు రజత పథకాలు, నలుగురు కాంస్య పతకాలు మొత్తం పది పతకాలతో సత్తా చాటారు. పతక గ్రహీతలను స్టేడియం ప్రాంగణంలో కమిటీ వైస్ చైర్మన్ పాలెటీ చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ లు అభినందించారు. ఆలిండియా లెవల్లో జరిగిన పోటీల్లో స్టేడియం ఫైటర్లు అద్భుత ప్రతిభ చూపి పథకాలు గెలవడం సంతోషకరమని చంటి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరాటే కోచ్ శ్రీనివాస్ ను స్టీరింగ్ కమిటీ సభ్యులు శాలువాతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య, కరాటే ఫైటర్లు పాల్గొన్నారు.

## స్వాధీన పరుచుకున్న కొప్పుకొండ భూములను పేదలకు పంచాలి: పి డి ఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్



వినుకొండ మర్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆక్రమణలో ఉన్న కొప్పు కొండ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం హర్షణీయమని పిడిఎం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ అన్నారు. సోమవారం వినుకొండ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూములను వెంటనే కొప్పు కొండ, నడిగడ్డ గ్రామాల దళితులకు కేటాయించాలని స్పందనలో తాసిల్దార్ అనిల్ కుమార్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాల క్రితం కొప్పుకొండ భూములను అక్కడి ప్రభుత్వం నిరుపేద దళితులకు సుమారు 130 ఎకరాలు పంపిణీ చేయడం నాటి నుండి ఆ భూములు అన్యాక్రాంతం చేసి చేపల చెరువులుగా మార్చారని వివరించారు. గతంలో అనేక మార్లు కొప్పు కొండ భూములను పేదలకు పంచాలని రెవెన్యూ అధికారులను ప్రజాప్రతినిధులను విన్నవించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇటీవల స్వాధీనం చేసుకున్న భూములు పేదలకు పంచాలని, పాలకులు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి పేద దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని వినుకొండ తాసిల్దార్ అనిల్ కుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, దరియా వలి, పోరా కుల సంఘం నాయకులు చిన్న, రెండు గ్రామాల బాధిత పేదలు బసవయ్య, అజయ్ కుమార్, ఎనుముల గురవమ్మ, లే హేయమ తదితరులు పాల్గొన్నారు. ఇట్లు పి డి ఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ

## పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పల్నాడు జిల్లాగా పేరుపెట్టాలి



వినుకొండ మర్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి): నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని నరసరావుపేట రోడ్డు జాషువా విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. మంద కృష్ణ మాదిగ, ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు చిరు గురి. నాగరాజు, మాదిగ మాట్లాడుతూ. గుంటూరు జిల్లా నూతనంగా ఏర్పడిన నరసరావుపేట పలనాడు జిల్లాకు గుర్రం జాషువా పల్నాడు జిల్లాగా పేరుపెట్టాలని రిజర్వేషన్ పోరాట సమితి డిమాండ్ చేస్తూ. నూతనంగా ఏర్పడిన జిల్లా ప్రాంత ప్రజలు ప్రగాఢ ఆకాంక్ష అని చాలా కాలంగా అసలు ఉమ్మడి గుంటూరు జిల్లా కే గుర్రం జాషువా పేరు పెట్టాలని ఎంతో కాలంగా జిల్లా మేధావులు. కవులు. కళాకారులు. సాహిత్యవేత్తలు. పాత్రికేయులు. అనేక పర్యాయాలు వారు అభిప్రాయాలు ప్రభుత్వ ప్రతినిధుల పెద్దల దృష్టికి తీసుకెళ్లి ఉన్నారు. ఒక ప్రాంతానికిగాని ఒకకట్టడానికి గాని స్వతంత్ర సమరయోధుల రాజకీయ నాయకులు కళాకారులు పేరు పెట్టి వారిని గౌరవించడం మన సాంప్రదాయంగా వస్తున్నది. కనుక గుర్రం జాషువా కవి తన రచనలు ద్వారా సమాజంలో ప్రజలను అసమానత లను రూపుమాపుటకు కృషి చేయడమే కాకుండా స్వతంత్ర పోరాటంలో తన వంతు పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధులు గుర్రం జాషువా అని తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా జనసేన నాయకులు నిశ్శంకర. శ్రీనివాసరావు, మరియు బి.ఎస్. పి పార్టీ నేరెళ్ల. రాజు, పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో దీక్షలో పాల్గొన్న వారు ప్రసాద్, భారత్ జ్యోతి , ప్రభాకర్, బంక ఆదాం, లింకన్, విజయ్ కృష్ణ, దీక్షలో పాల్గొన్నారు.

## వైశ్య ప్రముఖులకు మంత్రి వెల్లంపల్లి అభినందనలు



వినుకొండ మర్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి):విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఈరోజు నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలచే ఎన్నుకోబడిన పదవుల్లో, నామినేటెడ్ పదవులను అధిరోహించి ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్న వైశ్య ప్రముఖులను మంత్రి వెల్లంపల్లి ఘనంగా అభినందించారు. వినుకొండ పట్టణం నుండి గర్రే శ్రీనివాసరావు (21 వ వార్డు కౌన్సిలర్), రెడ్డి నాగ పద్మ (9వ వార్డు కౌన్సిలర్), కొత్తమాసు శివ (ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్), అన్న సుబ్బారావు (%గూవీజ% డైరెక్టర్), పులిపాటి రామారావు (నియోజకవర్గ ఆర్యవైశ్య నాయకులు) లను ఆర్యవైశ్య మహాసభ కమిటీ సాదరంగా ఆహ్వానించి రాష్ట్ర మంత్రివర్యులు వెలంపల్లి శ్రీనివాసరావు చేతుల మీదగా ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. ప్రజలకు ఉన్నత సేవలు అందించి పదవులకు వన్నె తెచ్చి ప్రత్యేక గుర్తింపు సాధించాలని వారు కోరారు. సన్మానించిన వారిలో మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు తో పాటు గుంటూరు ఎమ్మెల్యే మద్దాల గిరి, విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ వద్ద వంతెన నిర్మాణానికి శంకుస్థాపన



ఉండి, మార్చి14 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి మండలం పెదపుల్లేరు గ్రామంలో జగనన్న కాలనీ నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో కాలువపై వంతెన, మరియు కాలువ ప్రహరీగోడ నిర్మాణానికి ఉండి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ గోకరాజు రామరాజు ఆదేశాలతో ఉండి ఎంపీపీ శ్రీహరి నారాయణరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నేతలు మాట్లాడుతూ జగనన్న కాలనీ సమీపంలో వంతెన లేక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని దీనిని పార్టీ ఇంచార్జ్ గోకరాజు రామరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి వెంటనే అక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. దీనివల్ల గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండి మండల వైసిపి కన్వీనర్ గులిపల్లి అచ్చారావు, పెదపుల్లేరు సొసైటీ మాజీ ప్రెసిడెంట్ కలిదిండి శివరామకృష్ణ వర్మ, సొసైటీ డైరెక్టర్ కలిదిండి సుబ్బతాత రాజు,.కరణం వెంకటేశ్వరరావు, పాటూరి శ్రీనివాస దొరబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల సత్యనారాయణ, రాయి శ్రీనివాస్, వార్డు మెంబర్లు కమ్మిలి గణేష్ వర్మ,, పెద్దింటి చిన్న నాగేశ్వరరావు, ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా జగ్గయ్యపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందటం చాలా విషాదకరమైన అంశం



గుంటూరు.మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి : కృష్ణా జిల్లా విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై జగ్గయ్యపేట వద్ద చిల్లకల్లు టోల్గేట్ దాటిన గౌరవరం కాలువ వద్ద సాగర్ కెనాల్ వాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు వ్యక్తులు మృతి చెందటం చాలా విషాదకరమైన అంశం గా పేర్కొనవచ్చు అని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ కృష్ణా జిల్లా అధ్యక్షులు బేతు రామమోహనరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ మొట్టమొదటి నుండి చెపుతూనే ఉంది యల్. యమ్. వి. డ్రైవర్లకు సరియైన శిక్షణ అవసరం ఉంది అని, ఈ యొక్క రోడ్డు ప్రమాదంలో కెనాల్ వాల్ వద్ద రిఫ్లెక్టర్స్ పెట్టవలసి ఉంది ఐతే అది లేకపోవడంతో యల్. యమ్. వి. డ్రైవర్ గమనించ పోవడంతోనే వేగంగా ఉన్న వాహనం కెనాల్ వాల్ కి ఢీకొనటము జరిగింది. నూటికి ఎనభై శాతం రోడ్డు ప్రమాదాలు డ్రైవింగ్ పై సరియైన శిక్షణ లేకపోవడంతోనే, రోడ్డు ప్రమాదాల నివారణకు,యల్. యమ్. వి లైసెన్సులు మంజూరు చేసే రవాణా శాఖ యమ్.వి. ఐ లు రవాణా శాఖ అనుమతి పొందిన డ్రైవింగ్ శిక్షణా కేంద్రం జారీ చేసే ఫారం-5తప్పనిసరిగా ఉండాలి అనే నిబంధనలు పాటించాలి, అదేవిధంగా జాతీయ రహదారిపై రిఫ్లెక్టర్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు శ్రద్ధాంజలి తెలిపారు.

### అధ్యాపకులను కళాశాలకు రాకుండా ముఖద్వారం వద్ద అడ్డుకున్న విద్యార్థులు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి14:గన్నవరం మండలం కేసరపల్లి వెటర్నరీ కళాశాల వద్ద ఉద్రిక్తత చేసుకుంది ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల అధ్యాపకులను అడ్డుకున్న విద్యార్థులు గత పదకొండు రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల నిరసన చేస్తుండడంతో శనివారం హాస్టళ్లను ఖాళీ చేయాలంటూ అధ్యాపకులు ఒత్తిడి చేశారు ఇవాళ కళాశాల ప్రధాన ద్వారం వద్ద అధ్యాపకులను నిలిపివేసిన వెటర్నరీ విద్యార్థులు ఎండలో అన్నం ప్లేట్లు పట్టుకుని నిరసన తెలుపుతున్న విద్యార్థులు వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు వెటర్నరీ విద్యార్థులు అధ్యాపకులను గన్నవరం పోలీసులు రంగంలోకి దిగి సర్దుబాటు చేశారు

## 2024 లో ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేస్తారని జనసైనికుల ఆకాంక్ష



వినుకొండ మర్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి):జనసేన పార్టీ ఆవిర్భావ సదస్సు కు వినుకొండ నుంచి సుమారు 70 వాహనాల లో 1500 మంది జనసైనికులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమం లో జనసైనికులు,వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 2024 లో ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేస్తారని ఆకాంక్షించారు. ఈ ర్యాలీ పల్నాడు రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయ%శీ% నుండి శివయ్య స్థూపం సెంటర్ మీదగా సురేష్ మహల్ దియేటర్ వరకు కొనసాగింది. ఈ ఆవిర్భావ సదస్సు లో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ భవిష్యత్తు ప్రణాళికను, పార్టీ విధి విధానాలను ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొని,కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు,ప్రతి యొక్కరికి వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు నిశ్శంకరావు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండలాధ్యక్షులు, లీగల్ సెల్ నాయకులు,జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అంజిబాబుకు సర్రాజు పరామర్శ



ఉండి, మార్చి14 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి ఆంధ్రప్రభ విలేఖరి అంజిబాబు కుటుంబాన్ని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు సోమవారం పరామర్శించారు. ఇటీవల అంజిబాబు తండ్రి ధర్మారావు మరణించిన కారణంగా పాతపాటి సర్రాజు అంజిబాబును పరామర్శించి ధర్మారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని ధర్మారావు ఆశయ సాధనకు కుమారులు ప్రయత్నించాలని ఆయన అన్నారు. ధర్మారావు నిత్యం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించే వారని అటువంటి వ్యక్తి లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ధర్మారావు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

## నరసరావుపేట పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలి: ఎమ్మార్పీఎస్ డిమాండ్



నరసరావుపేట మార్చి 14 ప్రజా పాలన ప్రతినిధి :నరసరావుపేట పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరుపెట్టాలని నరసరావుపేట టౌన్ ఇంచార్జ్ ఉండాల నగేష్ మాదిగ అ అన్నారు ఆదివారం నరసరావుపేటలో నరసరావుపేట పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరుపట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు ఈ సందర్భంగా నరసరావుపేట టౌన్ ఇంచార్జి గుండాల నగేష్ మాదిగ. మాట్లాడుతూ నరసరావుపేట నూతన జిల్లా ఏర్పడిన సందర్భంగా నరసరావుపేటకు నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా పేరు పెట్టాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూనామని అన్నారు. MRPS &MSP నియోజకవర్గ ఇంచార్జ్ మల్లవరపు బాబు మాదిగ రెండు మండలాల లో దీక్షలు ప్రారంభించారు. నరసరావుపేటలోని స్థానిక ధర్నా చౌక్ ( ఏంజెల్ టాకీస్) దగ్గర రిలే నిరాహార దీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ దీక్ష లో మల్లవరపు బాబు మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జ్. గుండాల నగేష్ మాదిగ, టౌన్ ఇంచార్జ్. సోషల్ మీడియా ఛార్జీలు నూనె చంటి మాదిగ., గుండాల రవికిరణ్ మాదిగ. , యువసేన నాయకులు బుదల జానీ మాదిగ తదితరులు పాల్గొన్నారు .%వ% దీక్ష లు సోమవారం నుండి 21-03-2022 వరకు నరసరావుపేట మండలం మరియు టౌన్ నాయకుల ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## పాఠశాలను తనిఖీ చేసిన చైర్ పర్సన్



నరసాపురం, మార్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి) : మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు సోమవారం పట్టణంలోని 25 వ వార్డు వీవర్స్ కాలనీలోని మున్సిపల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నిరుపేద బాల బాలికలు పేదరికం కారణంగా పాఠశాలకు వెళ్ళడం మానివేయకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంవలన విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా భోజనాన్ని అందిస్తున్నామని అన్నారు. బాల బాలికలను ఆకలి బాధలనుంచి దూరం చేయడం, పాఠశాలలో చేరేవారి సంఖ్యను, హాజరు అయ్యేవారి సంఖ్యను పెంచడం, పిల్లల్లో సామాజిక సమ భావన పెంపొందించడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. పాఠశాలల అభివృద్ధి ఈ పథకం యొక్క విజయానికి చక్కని తార్కాణమని అన్నారు. అనంతరం ప్రక్కనే ఉన్న సచివాలయ సిబ్బంది హాజరును చైర్ పర్సన్ తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎర్రా ఉమా శ్రీనివాస్, జిల్లెళ్ళ దిలీప్ కుమార్, మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంలో 38 వినతుల స్వీకరణ



నరసాపురం, మార్చి14 (ప్రజాపాలన ప్రతినిధి) : స్పందన కార్యక్రమంలో అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని సబ్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజల నుంచి సుమారు 38 ఫిర్యాదులను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఫిర్యాదులను ఆయన స్వయంగా పరిశీలించి ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఏవో, కె ఆర్ సి తహశీల్దార్ ఆర్.వి. కృష్ణారావు , వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పతనం వెనుక ఈవిఎమ్‌ల మాయాజాలం వుంది



రాజమహేంద్రవరం సిటీ : ప్రజాపాలన ప్రతినిధి: ఈ వి ఎమ్ లతో ఎన్నికలు నిర్వహణ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు వేడా శ్రీనివాస్ అనుమానం వ్యక్తం చేసారు.ఈ వి ఎమ్ లతో ఎన్నికలు కలుషితం చేయటంలో విదేశి సంస్థల కుట్ర దాగివుందని, తొలుత ఈ వి ఎమ్ లతో ఓట్లను ట్రాప్ చేయటం, ఒక రకమైన అధునాతన సాఫ్టవేర్ ద్వారా మిషన్లను ఆపరేట్ చేయటం, నిర్ణిత ఓట్లలో మెజార్టీ పర్సెంటేజ్ ఆఫ్ ఓట్లు కుట్రదారులు ముందుగా ప్రిపేర్ చేసిన ప్రోగ్రాం ప్రకారం ఏ పార్టికి మేలు జరగాలో ఆ పార్టికి మేలుజరుగుతుందా ! ఎన్నికల కమిషన్ వారు పోలింగ్ నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేసి నప్పటికి కుట్ర దారులు వ్యూహాన్ని చేదించటంలో విఫలం అవుతున్నారని,ఈ వి ఎమ్ ల కుట్రతో గెలిచిన పార్టీల శాసన కర్తలుగా పాలిస్తున్న కారణంగా ఈ తరహా మోసాలు వెలుగు చూడలేకపోతున్నాయా ! అనేక రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం వద్ద ఉండాల్సిన ఈ వి ఎమ్ లు బయట లాడ్జీల్లో ప్రత్యక్షమైనా అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నారని, ఇలాంటి ఘటనల పై చర్యలకు ఎందుకు సిద్ధపడటం లేదని,ప్రస్తుత ప్రభుత్వాలను విదేశీ కార్పొరేట్ సంస్థలు శాసించటమే ఇందుకు కారణంమా ! ప్రస్తుతం ఓటింగ్ ప్రక్రియ అంత నామ మాత్రంగానే నిర్వహిస్తున్నారని, భాధ్యతాయుతమైన ఎన్నికలు నిర్వహణ జరగటం లేదని ఆయన తీవ్ర ఆవేదన చెందారు.కొన్ని విదేశీ కార్పొరేట్ సంస్థలతో జతకట్టిన ఎదో ఒక ధనిక రాజకీయ పార్టి ఈ వి ఎమ్ లతో ఓటింగ్ మాయాజాలం చేస్తుందని, తొలుత ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీయే నని, రాను రాను ఈ వి ఎమ్ స్కామ్ లకు సంబంధించి భారతదేశం లో ఒక పెద్ద కార్పోరేట్ సంస్థ తో ఒప్పందం కుదుర్చుకుని మోది సర్కార్ ఈ వి ఎమ్ లను సొంత గెలుపుకు అనుకూలంగా ఉపయోగించుకుంటుందా ! అనే అనుమానాలు ప్రజలను వెంటాడుతున్నాయని, గత 4 పర్యాయాలుగా జరిగిన ఎన్నికలపై ప్రజలకు ఈ వి ఎమ్ లపై అనేక అనుమానాలు వున్నాయని, కేంద్ర ప్రభుత్వం 60 లక్షల ఈ వి ఎమ్ ల కొనుగోలుకు సొమ్ము చెల్లించగా భారత ఎన్నికల సంఘం వద్ద 40 ఈ వి ఎమ్ లు మాత్రమే వాడుకలో వున్నాయని, 20 లక్షల ఈ వి ఎమ్ లు ఎక్కడ ఉన్నాయో ఎన్నికల సంఘానికి తెలియదంటున్నారని, మిగిలిన 20 లక్షల ఈ వి ఎమ్ లు ఎక్కడ అని స హ చట్టం ప్రకారం దరఖాస్తు దారులు వివరణ కోరగా పొంతన లేని సమాధానాలతో మొత్తం 40 లక్షలు ఈ వి ఎమ్ లు మాత్రమే మావద్ద వున్నయనే సమాధానంతో దాటవేస్తున్నారని ఆయన పేర్కొ న్నారు. అనేక రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బయట పోలింగ్ స్టేషన్ల లో ఉండాల్సిన ఈ వి ఎమ్ లు బయట ప్రయివేట్ లాడ్జీల్లో పట్టు బడినా అధికారులు చర్యలు చేపట్టక పోవడం విస్మనేయమని, కొన్ని చోట్ల ఈ వి ఎమ్ లు ఆటోలో రవాణా కాబడిన ఘటనలు కూడా వున్నాయని, గుజరాత్ రాష్ట్రం లో ఆనంద్ నియోజకవర్గం లో జరిగిన ఓట్ల లెక్కింపులో పోలైన ఓట్లకు లెక్కించిన ఓట్లకు వందల సంఖ్యలో వ్యత్యాసం వచ్చిన అక్కడ అధికారులు చోద్యం చూసారని, ఆ తరువాత మొత్తం దేశవ్యాప్తంగా 275 పార్లమెంట్ నియోజకవర్గాలలో పోలింగ్ ఓట్లకు, లెక్కింపు ఓట్లకు వేలల్లో తేడా వచ్చిన ఘటనలపై పిర్యాదు లను పట్టించుకోలేదని, బీహార్ ఎన్నికల్లో సైతం ఈ తరహా ఓటింగ్ కారణంగా అక్కడ పెద్ద ఎత్తున ప్రజల్లో అనుమానాలు రేకెత్తాయని ఆయన గుర్తు చేసారు. ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డివిఆర్ మూర్తి,దుద్దె త్రినాద్, ఎండి హుస్సేన్, ఆర్ కె చిట్టి, దుద్దె సురేష్, వర్ధనపు శరత్ కుమార్, మార్త ప్రభాకర్, వాడపల్లి జ్యోతిష్, వల్లి శ్రీనివాసరావు, పిల్లాడి ఆంజనేయులు, మట్టపర్తి తులసి, ముదపాక రామకృష్ణ, కె. భాస్కర్, ముదపాక లక్ష్మి, రెడ్డి స్వర్ణ లత, కోట సుశీల, కొల్లిమళ్ల లక్ష్మణరావు, ఎస్ కె వల్లి, తదితరులు పాల్గొని యున్నారు.

## హైదరీ క్లబ్బును అభివృద్ధి చేస్తాం




ప్రకాశంజిల్లా ప్రజాపాలన ప్రతినిధి : ప్రకాశంజిల్లా ఒంగోలులోని హైదరి క్లబ్బును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. 45 ఏళ్ళ, 55 ఏళ్ళ, 65 ఏళ్ళ, 75 ఏళ్ల పైబడిన వారికి హైదరీ క్లబ్బు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర ఓపెన్ టెన్నిస్ పోటీల ముగింపు ఉత్సవాల్లో ఆయన పాల్గొని విజేతలకు మంత్రి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బాలినేని మాట్లాడుతూ ఆటలంటే తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. కొన్ని దశాబ్దాల నుంచి ఈ క్లబ్బుతో తనకు అవినాభావ సంబంధం ఉందని చెప్పారు. శాశ్వత సభ్యత్వం కలిగి ఉన్నానని అన్నారు. ఆగస్టులో మరింత పెద్ద ఎత్తున క్లబ్బు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. భారీ ప్రైజుమనీ కూడా అందిస్తానని ప్రకటించారు. క్లబ్బును మరింత అభివృద్ధి చేసేందుకు నిర్మాణాలు చేపట్టాలంటే ఈ ప్రాంగణం పైనుంచి హైటెన్షన్ విద్యుత్ వైర్లు వెళ్తున్నాయని, వీటి మార్గం మార్చాలని క్లబ్బు సభ్యులు చేసిన విజ్ఞప్తికి మంత్రి ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటి మార్గాన్ని మార్చేలా విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకాశంజిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి త్రిశంకరరావు, హైదరి క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, క్లబ్ సభ్యులతో పాటు చీఫ్ కోచ్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రి మహిళా డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్లచే ఉచిత కంటి వైద్య శిబిరం



రాజమహేంద్రవరం సిటీ:ప్రజాపాలన ప్రతినిధి: రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. 1 వ యూనిట్ మరియు 2 వ యూనిట్ లచే నిర్వహించబడుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం చివరి రోజు అనగా బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక రాజమహేంద్రవరం మున్సిపల్ కాలనీ గ్రౌండ్ దగ్గర గల సచివాలయం పైన ఉన్న మున్సిపల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం నందు (రాజమహేంద్రి స్పోర్ట్స్ అకాడమీ) ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఎవరైనా కంటి సమస్యల తో బాధపడుతూ ఉంటే వారు బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్థానిక రాజమహేంద్రవరం మున్సిపల్ కాలనీ గ్రౌండ్ దగ్గర గల సచివాలయం పైన ఉన్న మున్సిపల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంనకు వచ్చి ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి డాక్టర్ల చేత చెకప్ చేయించుకొని వెళ్లవలసిందిగా, రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పి.జి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టీ.కే విశ్వేశ్వరరెడ్డి మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య కోరారు. ఈ ఉచిత కంటి పరీక్ష చేయించుకోవడానికి వచ్చేవారు వారి ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు తెచ్చు కొనవలెను.

## జనసేన ఆవిర్భావ సభకు తరలి వెళ్లిన నాయకులు



బాపట్ల ప్రజా పాలన ప్రతినిధి: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించిన గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ, అనంతరం మంగళగిరిలో జరుగు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ర్యాలీగా బయలుదేరిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి మంగళగిరి లో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శిజనసేన పార్టీ కార్యదర్శి నా మన వెంకట శివన్నారాయణ, తెలియజేశారు.

## చతుర్విక విల్లాస్ ఆక్రమిత నిర్మాణాలపై విచారణ చేపట్టాలి



ప్రకాశంజిల్లా, ప్రజాపాలన ప్రతినిధి. :ఎస్సీ మాదిగ కులమునకు చెందిన నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామలోని కొలకలూరి అంకులయ్య అను వ్యక్తి చదలవాడ గ్రామంలో నిర్మిస్తున్న సాయి విష్ణు చతుర్వాటికా మరియు విల్లాస్ నందు సిమెంటు పనులు అంటే కాంపోడు 26 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య ఒంగోలులోని ప్రెస్ క్లబ్బులో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ మొత్తం 26 లక్షలకు గాను కేవలం 6 లక్షల 73 వేల రూపాయలు చెల్లించబడి, మోసగించబడిన నేపథ్యంలో మాదిగ హక్కులకై పోరాడుచున్న మావద్దకు రాగా మేము పరిశీలించగా అతనికి మోసం జరిగినట్లు అతని సంతకములు పోర్జరీ జరిగినట్లుచతేటతెల్లమగుచున్నదని, కాగా సదరు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించగా వారు పోరంబోకు చాలా భాగం ఆక్రమించి కట్టబడినట్లుగా గ్రామస్తులు మరియు కొంతమంది చెప్పియున్నారు. కానీ ఏఅధికారి వద్ద ఫిర్యాదు చేసినను బొత్స సత్యనారాయణ బంధువు అతని మీద ఏమి చర్యతీసుకుంటామని నిరుత్సహపరచడమే కాకుండా మమ్మల్ని కూడా బెదిరించుచున్నారు. పోరంబోకును ఆక్రమించి నిర్మాణం చేపట్టిన సాయి విల్లాస్ యాజమాన్యంపై నిజాయితీ గల అధికారి చేత విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని కాపాడవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నామని బ్రహ్మయ్య తెలిపారు. తమ ఈ విన్నపాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, యస్సీ ,యస్టీ కమీషనర్, హ్యూమన్ రైట్స్ కమీషన్, డీజీపి ఆంధ్రప్రదేశ్ కి. డీఐజీకి, ప్రకాశంజిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుకి, ఒంగోలు ఆర్డీఒ, నాగులుప్పలపాడు తహశీల్దార్ కి, ఒంగోలు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుకి. ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టరుకి ఫిర్యాదు చేయనున్నట్లు బ్రహ్మయ్య మీడియాకు తెలిపారు.

## ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఎన్నికలు



కావలి మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిక్ సిటీ ఎంప్లాయిన్ యూనియన్ రిజిస్టర్ నెంబర్ 327 జిల్లా ఎన్నికలు రాధా కృష్ణ కళ్యాణ మండపంలో నిర్వహించారు.ఈ ఎన్నికలకు రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్ , డిస్కం కార్యదర్శి ఎం.వి.రాఘవ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినవి. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రీజినల్ మాజీ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల్లో భాగంగా నెల్లూరు సర్కిల్ సీనియర్ సలహాదారుగా తలమంచి.శ్రీనివాసులు, రీజనల్ అధ్యక్షులుగా లక్ష్మి రెడ్డి , రీజినల్ కార్యదర్శిగా బండి.భాస్కర్ మరియు రీజనల్ కోశాధికారిగా పి మురళిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు సర్కిల్లోని అన్ని డివిజన్ యొక్క అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి లు మరియు జిల్లాలోని డిస్కం నాయకులు, రాష్ట్ర నాయకులు మరియు కార్మికులు పాల్గొని విజయవంతంగా చేయబడినవి.

## క్వారీ గోతుల నీటిపైన సింహాచల నగర్ గృహాలు కుప్పకూలే ప్రమాదం



రాజమహేంద్రవరం :ప్రజాపాలన ప్రతినిధి :ఏళ్ళ తరబడి క్వారీ గోతుల్లో నీరు నిలువ ఉండడం వల్ల పక్కనే ఉన్న సింహాచల నగర్ ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బర్రే కొండబాబు ఆందోళన వ్యక్తం చేశారు.క్వారీ గోతుల్లో 50 అడుగుల లోతున నీరు నిలిచి ఉంటుందని,పొరుగునే ఉన్న సింహాచల నగర్ గృహాల అడుగు భాగంలో ఈ నీరు చేరిఉందని అన్నారు. సర్వే నెంబర్ 67 లో ఉన్న క్వారీ గోతులను కొండబాబు పరిశీలించారు. సుమారు 300 కు పైగా గృహాలు ఉన్న సింహాచల నగర్ ఒక ఊరు గా అభివృద్ధి చెందిందని సంవత్సరాల తరబడి క్వారీ గోతుల్లో నిలిచిన నిలువ నీరు వల్ల సింహాచల నగర్ వాసులకు జల ప్రమాదం పొంచి ఉందన్నారు.ఈ గోతుల్లో పడి పిల్లలు చనిపోతున్నారని, ఈ నీటిలో దోమలు పెరిగి సమీప ప్రాంతాల్లో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని విచారం వ్యక్తంచేశారు. గోతులను పూడ్చాలని గతంలో కోర్టు ఆదేశించిందని, అయినప్పటికీ గనుల శాఖ అధికారులు,నగర పాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. క్వారీ గోతుల్లో నిలిచిన ఈ ఊట నీరు వల్ల ఇటీవల సింహాచల నగర్ లోని నివాసాలకు చెందిన మరుగుదోడ్లు కుప్ప కూలి పోతున్నాయని కొండబాబు చెప్పారు. కమిషనర్ అభిషిక్త్ కిషోర్ కు స్పదనలో ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.ఇంతకు ముందు వచ్చిన కమిషనర్లు ఎంతో బాగా పనిచేశారని కాని అభిషిక్త్ కిషోర్ లాంటి కమిషనర్ ను ఎప్పుడూ చూడలేదని ఆయన పనితీరు బాగాలేదని విమర్శించారు.

## వర్తమాన రాజకీయ పరిణామాలపై సదస్సు




ప్రకాశంజిల్లా ప్రజాపాలన ప్రతినిది : వర్తమాన రాజకీయ పరిణామాలపై సీపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సీపీఎం కార్యాలయం సుందరయ్య భవన్లో సదస్సు నిర్వహించడం జరిగింది. సీపిఎం ఒంగోలు నగర కార్యదర్శి గంగవరపు రమేష్ అధ్యక్షత వహించిన ఈ సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి మతోన్మాదం విధానాలని ఎండగట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేయాలని, బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో బలహీన పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిరుద్యోగం పెరిగిందని తెలియజేశారు. జాతీయస్థాయిలో ప్రాంతీయ పార్టీలు బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడే శక్తి లేకుండా పోతున్నారని, కొన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు పార్లమెంట్లో ఓ మాట రాష్ట్రంలో ఇంకో మాటగా వ్యవహరిస్తున్నాయని తెలియజేశారు. మన రాష్ట్రంలోని విశాఖ ఉక్కుపై కేంద్రాన్ని అధికార పార్టీ నిలదీసి గట్టిగా విశాఖ ఉక్కు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులని రాబట్టేందుకు గట్టిగా ప్రశ్నించాల్సిన అవసరం కూడా ఉందని తెలియజేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తున్న కార్మిక, కర్షక విధానాలకు వ్యతిరేకంగా దేశ స్థాయిలో ప్రజలు గట్టిగా ఉద్యమిస్తున్నారని తెలియజేశారు.

## నాగబాబు వస్తే కలుస్తాం



కావలి మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి :, నాగబాబు కావలికి వస్తే తామందరం కలుస్తామని మెగా ఫ్యామిలీ అభిమాన సంఘాలు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఒక కళ్యాణ మండపం లో మెగా ఫ్యామిలీ అభిమాన సంఘ నేతలు తిరుమల శెట్టి మహేష్, మల్లి, జాకీర్, మహేంద్ర విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభిమాన సంఘాలకు రాజకీయాలకు ముడిపెట్టడం తగదని చెప్పారు. గతంలో అభిమాన సంఘ అధ్యక్షులుగా ఉన్న వ్యక్తి బ్లాక్ లో టిక్కెట్లు అని అభిమానులను దోచుకునే వారని తెలిపారు. గతంలోని అధ్యక్షుడు ఇబ్బంది పెట్టడం వల్లనే కొత్తగా అధ్యక్షుడు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ఎలక్షన్ పెట్టండి ఎవరు ఏమిటో తెలిసిపోతుంది కృష్ణారెడ్డి అని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ నాగబాబు ను త్వరలో తాము కూడా కలుస్తామని చెప్పారు.

## బిసి హాస్టల్స్ సమస్యలపై బీజేపీ ఓబీసీ మోర్చా వినతి



రాజమహేంద్రవరం సిటీ : ప్రజాపాలన ప్రతినిధి: రాజమహేంద్రవరం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాజమండ్రి పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపు మేరకు బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు యనాపు ఏసు , బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు పిల్లాడి రుద్రయ్య , నందివాడ సత్యనారాయణ , ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు డా.మూర్తి, మువ్వల మహేష్ , ఎస్. గణేష్ రెడ్డి తదితరులు పాల్గొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలెపు సత్యసాయిరామ్ మాట్లాడుతూ గత వారం 7 వ తేదీన రాజమండ్రి బీజేపీ ఓబీసీ మోర్చా కమిటి సభ్యులు రాజమండ్రి లో హైటెక్ బస్ స్టాండ్ వద్ద గల బిసి విద్యార్థుల వసతి గృహాలను సందర్శించి అక్కడి విద్యార్థుల భోజనమునకు ఉపయోగించే బియ్యం, మరుగుదొడ్లు పరిశీలించి అక్కడి సమస్యలను గుర్తించామని తెలిపారు. తక్షణమే నాణ్యమైన బియ్యం తగినంత సరఫరా చేయాలని ,మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులు అనారోగ్య పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆవిర్భావ సభకు భారీగా తరలివెళ్లిన జనసైనికులు



నరసాపురం, మార్చి 14 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ తొమ్మిదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని ఇప్పటం గ్రామం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు సోమవారం పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలోని శ్రీ బండి ముత్యాలమ్మ ఆలయం వద్ద నుండి నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో సుమారు 15 వందల మంది జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు కార్లు మరియు బస్సులలో ఆవిర్భావ సభకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ ర్యాలీని డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, వాతాడి కనకరాజులు జెండా ఊపి ప్రారంభించగా ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు ఆకన చంద్రశేఖర్, వలవల నాని, పోలిశెట్టి సాంబ, కొణిదల శ్రీనివాస్, పెమ్మాడి కిరణ్, లక్కు బాబి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ జాలరావును కలసిన మాలేపాటి



కావలి మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి :మండలంలోని చెంచు గాని పాలెం లో మాజీ సర్పంచ్ జాల రావును సోమవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కలిశారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అందరిని కలుపుకొని పోయే పార్టీని ముందుకు నడిపించాలని తెలిపారు. అలాగే ప్రభాకర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు.

## శివం ఫౌండేషన్ ఆర్థిక సహాయం



ప్రజాపాలన ప్రకాశంజిల్లా ప్రతినిధి : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ యువకుడికి జిల్లాలోని చీమకుర్తికి చెందిన శివం ఫౌండేషన్ ఆర్థిక చేయూతనిచ్చింది. శివం ఫౌండేషన్ అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడిను పరామర్శించి యువకుడి కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. చీమకుర్తి మండలం కె.వి పాలెం గ్రామానికి చెందిన ఐజాక్ బాబు అనే యువకుడు రెండు రోజులుగా ఒంగోలు ప్రకాశం హాస్పిటల్లో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. తమకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయమని బాధితులు శివం ఫౌండేషన్ చైర్మెన్ గొల్లపూడి శ్రీహరి ఆశ్రయించడంతో 20 వేల రూపాయలను ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదవారికి మానవత్వంతో శివం ఫౌండేషన్ అండగా నిలుస్తున్న అందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఫౌండర్ గొల్లపూడి హరి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతు వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఐజాక్ బాబుకు దాతల సహకారం తీసుకుని ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, డి అనిల్ కుమార్, సిహెచ్ తిరుమల, బి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'బాహుబలి-3' పై జక్కన్న క్లారిటీ..!



తెలుగు సినిమా స్థాయిని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన చిత్రాలు 'బాహుబలి: ది బిగినింగ్' 'బాహుబలి: ది కన్క్లూజన్'. దర్శకధీరుడు రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన ఈ విజువల్ వండర్ కు కొనసాగింపుగా మూడో సినిమా చేస్తే బాగుంటుందని సినీ అభిమానులు కోరుకుంటున్నారు. అయితే 'బాహుబలి' ఫ్రాంచైజీలో 'బాహుబలి 3' కూడా రానుందని చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల 'రాధేశ్యామ్' ప్రమోషన్స్ లో హీరో ప్రభాస్ సైతం దీనిపై చిన్న క్లూ ఇచ్చేసారు. 'బాహుబలి' పార్ట్-3 గురించి నాకు కూడా తెలియదు.. కానీ టైం వస్తే ఏదైనా జరగొచ్చు' అని ప్రభాస్ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో తాజాగా రాజమౌళి 'బాహుబలి' మూడో భాగం గురించి స్పష్టత ఇచ్చారు. రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్ - రామ్ చరణ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'ఆర్.ఆర్.ఆర్' సినిమా మార్చి 25న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో శరవేగంగా ప్రమోషన్స్ చేస్తున్న జక్కన్న.. తాజాగా ఓ.ఇంటర్వ్యూలో 'బాహుబలి-3' సినిమా రాబోతుందనే వార్తల పై స్పందించారు. 'బాహుబలి-1, బాహుబలి-2 పెద్ద హిట్ అయ్యాయి.. మరీ పార్ట్-3 ఆశించవచ్చా.??' అని యాంకర్ అడగ్గా.. "తప్పకుండా ఆశించవచ్చు. బాహుబలి చుట్టూ జరిగే ఇతర ఎన్నో సంఘటనలను ఈసారి చూపించనున్నాం. దీనిపై వర్క్ చేస్తున్నాం. మా నిర్మాత శోభు యార్లగడ్డ కూడా దీనికి సుముఖంగా ఉన్నారు. ఇప్పుడే రాకపోవచ్చు కానీ.. భవిష్యత్తులో బాహుబలి రాజ్యం నుంచి వార్త మాత్రం తప్పక వస్తుంది" అని రాజమౌళి తెలిపారు. 'బాహుబలి 3' ఉంటుందని రాజమౌళి క్లారిటీ ఇవ్వడంతో సినీ అభిమానులు ఫుల్ ఖుషి అవుతున్నారు. ప్రభాస్ - జక్కన్న కాంబో కోసం ఎగ్జైటింగ్ గా ఎదురుచూస్తున్నామని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇకపోతే ఇదే ఇంటర్వ్యూలో తన తదుపరి ప్రాజెక్ట్ పై జక్కన్న స్పందించారు. "ఇదివరకు చెప్పినట్లే ఆర్ఆర్ఆర్ తర్వాత ప్రాజెక్ట్ మహేష్ బాబుతోనే ఉంటుంది. డిఫరెంట్ లైన్స్ అనుకుంటున్నాం. దానికి సంబంధించిన వర్క్ జరుగుతోంది. కాకపోతే ప్రస్తుతం నా దృష్టి మొత్తం ఆర్.ఆర్.ఆర్ పైనే ఉంది. ఈ సినిమా రిలీజ్ అయ్యాక కాస్త ప్రశాంతంగా మహేష్ ప్రాజెక్ట్ పై ఫోకస్ పెడతా" అని రాజమౌళి చెప్పుకొచ్చారు.

# వరుణ్ తేజ్ "గని" ట్రైలర్ పై లేటెస్ట్ అప్డేట్!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా కిరణ్ కొర్రపాటి దర్శకత్వం లో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా చిత్రం గని. అల్లు బాబీ కంపనీ మరియు రినైస్సన్స్ పిక్చర్స్ పతాకంపై సిద్ధు ముద్ద మరియు అల్లు బాబీ లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు, వీడియోలు, పాటలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ చిత్రం ను ఏప్రిల్ 8 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఏప్రిల్ 8 వ తేదీన విడుదల కి సిద్ధం అవుతోంది. ఈ మేరకు చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తుంది. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ కి సంబంధించిన అప్డేట్ ను చిత్ర యూనిట్ విడుదల చేయడం జరిగింది. త్వరలో చిత్రం ట్రైలర్ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. ఈ అప్డేట్ తో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సాయి మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతి బాబు, ఉపేంద్ర, సునీల్ శెట్టి, నవీన్ చంద్ర లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# మహేష్ ట్విట్టర్ ను తెగ చెక్ చేస్తున్న ప్రభాస్ ఫ్యాన్స్




సూపర్ స్టార్ మహేష్ బాబు ట్విట్టర్ అకౌంట్ ని పదే పదే ఓపెన్ చేసి ప్రభాస్ అభిమానులు చూస్తూ ఉన్నారు. మహేష్ బాబు నుండి ఏదైనా ట్వీట్ వస్తుందా అంటూ వారు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ గత రెండు రోజులుగా మహేష్ బాబు ట్విట్టర్ నుండి తమకు కావాల్సిన ట్వీట్ మాత్రం రావడం లేదు. దాంతో వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు రోజుల తర్వాత అయినా మహేష్ బాబు ట్విట్టర్ అకౌంట్ నుండి తమకు కావాల్సిన ట్వీట్ వస్తుందేమో అంటూ ప్రభాస్ అభిమానులు ఆశతో ఎదురు చూస్తున్నారు. అసలు విషయం ఏంటంటే ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమా గురించి మహేష్ బాబు ఏమైనా స్పందిస్తాడో అని ప్రభాస్ అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఈ మధ్య కాలంలో మహేష్ బాబు తెలుగు సినిమాలతో పాటు ఇతర భాషల సినిమాలు మరియు వెబ్ సిరీస్ లు ఇంకా చిన్న సినిమాలు.. ఇలా చాలా సినిమాలకు సంబంధించిన తన ఫీలింగ్ ను రివ్యూ గా ఇస్తున్నాడు. కనుక మా అభిమాన హీరో ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాకు కూడా ఆయన రివ్యూ ఇస్తారేమో అని ఎదురు చూస్తున్నాం అంటున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందిన రాధేశ్యామ్ సినిమా కు మిశ్రమ స్పందన వస్తోంది. ముఖ్యంగా మాస్ ఆడియన్స్ సినిమా చాలా స్లో గా ఉందని నెగిటివ్ ప్రచారం ఎక్కువ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దాంతో సినిమాకు ఆశించిన స్థాయిలో వసూళ్లు నమోదు కావడం లేదు. ఈ సమయం లో సినిమా గురించి పాజిటివ్ గా స్పందిస్తే మహేష్ బాబు క్రెడిబులిటి దెబ్బ తింటుందని ఆయన అభిమానులు కామెంట్ చేస్తున్నారు. మహేష్ ఈ సినిమా గురించి ఎలాంటి రివ్యూ ఇవ్వడం గాని కామెంట్ చేయడం గాని అవసరం లేదంటూ సూపర్ అభిమానులు సోషల్ మీడియా ద్వారా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమా బాగున్నప్పుడు బాగుంది అంటూ రివ్యూ ఇవ్వడం పర్వాలేదు కానీ.. బాగా లేనప్పుడు బాగుంది అంటూ ఎలా చెప్పాలి. అలా చెప్పాల్సిన అవసరం లేదు అంటూ మహేష్ అభిమానులు సోషల్ మీడియాలో ఇండైరెక్టుగా సినిమా పై మరియు ప్రభాస్ అభిమానుల పై కామెంట్ చేస్తున్నారు. మహేష్ బాబు సర్కారు వారి పాట సినిమా షూటింగ్ పూర్తి చేసే క్రమంలో బిజీగా ఉన్నాడు. ఆ కారణంగా రాధేశ్యామ్ సినిమా చూసి ఉండరు. కనుక సినిమా గురించి ట్విట్టర్లో ఇంకా ఎలాంటి స్పందన లేదు. ఒకటి రెండు రోజుల్లోనే కచ్చితంగా మహేష్ బాబు సినిమా ను చూస్తాడని అప్పుడు ఆయన నుండి స్పందన వస్తుందని అభిమానులు సోషల్ మీడియాలో కొందరు కామెంట్ చేస్తున్నారు. అతి త్వరలోనే మహేష్ బాబు నుండి రాధేశ్యామ్ సినిమా కు సంబంధించిన రివ్యూ రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. రాధేశ్యామ్ సినిమా గురించి ఇప్పటికే పలువురు స్టార్స్ పాజిటివ్ గా స్పందించారు. మరి మహేష్ బాబు ఎలా స్పందిస్తాడు అనేది సాధారణ జనాలకు మరియు ప్రేక్షకులకు కూడా ఆసక్తిగా మారింది.

# 'రాధేశ్యామ్' విషయంలో ఆ మ్యాజిక్ మిస్సయిందా?



కొన్ని సినిమాలకు జరిగే హడావిడి వల్ల అసలు విషయం పక్కదారి పట్టేస్తుంటుంది. అలా జరగడం వల్ల వెండితెరపై భారీ స్కేల్ లో మ్యాజిక్ చేస్తాయని భావించిన చిత్రాలు ఆ మ్యాజిక్ ని చేయలేకపోతున్నాయి. ఇప్పటి వరకు ఇది చాలా చిత్రాల విషయంలో జరిగింది. అలాంటి మిస్టేక్ 'రాధేశ్యామ్' విషయంలోనూ జరిగిందని కామెంట్ లు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన లేటెస్ట్ విజువల్ వండర్ 'రాధేశ్యామ్'. దాదాపు 300 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ చిత్రం ప్రారంభ వసూళ్ల పరంగా సంచలనం సృష్టించింది. మార్చి 11న శుక్రవారం వరల్డ్ వైడ్ గా విడుదలైన ఈ చిత్రానికి భారీ ఓపెనింగ్స్ లభించాయి. అయితే సినిమాకు మాత్రం మిక్స్డ్ టాక్ వినిపిస్తోంది. సినిమా స్లోగా వుందని కొంత మంది చెబుతుంటే ఫీల్ గుడ్ లవ్ స్టోరీగా తెరపైకి వచ్చిన ఈ మూవీలో ఆ ఫీల్ కనిపించడం లేదని చాలా మంది చెప్పుకుంటున్నారని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. ముందు అనుకున్న ప్రకారం ఈమూవీ నిడివి చాలా పెద్దది. అయితే అంత నిడివి ఎందుకని మేకర్స్ ఫైనల్ కట్ కి వచ్చేసరికి ట్రిమ్ చేసేశారు. అదే ఈ మూవీకి పెద్ద డ్రా బ్యాక్ గా మారిందని కొంత మంది చెప్పుకుంటున్నారు. డెస్టినీ వర్సెస్ లవ్ నేపథ్యంలో ఈ సినిమాని తెరకెక్కించారు. అయితే రిలీజ్ తరువాత డెస్టినీతో హీరో పోరాడే సన్నివేశాలని సీన్ లని చూపించారే కానీ ప్రేమకు సంబంధించిన బలమైన సన్నివేశాలని మాత్రం సినిమాలో చూపించలేకపోయారని. అవి చూపించి వుంటే తన ప్రేమ కోసం హీరో విధితో ఫైట్ చేసిన విధానాన్ని ప్రేక్షకులు ఎంజాయ్ చేసేవారని ఆడియన్స్ కూడా హీరో హీరోయిన్ ల పెయిన్ ని ఫీలయ్యేవారని ప్రస్తుతం ప్రేక్షకుల్లో చర్చ జరుగుతోందట. సినిమా నిడివి తగ్గించడం వల్ల ఫీల్ కనిపించకపోగా.. సినిమా ఏ సన్నివేశాలతో సినిమాకు ప్రధాన బలంగా నిలిచి మ్యాజిక్ చేస్తాయని మేకర్స్ భావించారో ఆ మ్యాజిక్ కనిపించలేదని చివరి నిమిషంలో ఎడిటింగ్ టేబుల్ పై కూర్చుని హడావిడిగా చేసిన మార్పులు సినిమాకు బలంగా మారకపోగా అవే డ్రా బ్యాక్ గా మారాయని ప్రచారం జరుగుతోంది. ముందు అనుకున్న వెర్షన్ ని అలాగే వుంచి ఎలాంటి కట్స్ లేకుండా రిలీజ్ చేస్తే బాగుండేదని అందుకే మేకర్స్ అనుకున్న మ్యాజిక్ సినిమాలో మిస్సయిందని ఆడియన్స్ చర్చిస్తున్నారట. చివరి నిమిషంలో ఎడిట్ చేసి కీలక సన్నివేశాలని తొలగించడంతో ప్రేక్షకులకు సినిమా ఆశించిన స్థాయి ఫీల్ ని కలిగించలేకపోయిందని అదే ఇప్పుడు సినిమాకు ప్రధాన సమస్యగా మారిందని అంటున్నారట. అంతే కాకుండా కీలక జోడీ ప్రభాస్ - పూజాల మధ్య వచ్చే కీలక ఎపిసోడ్ లని కూడా ట్రిమ్మింగ్ పేరుతో టీమ్ చివరి నిమిషంలో లేపేయడం జగపతిబాబు రిద్దికుమార్ లకు సంబంధించిన సన్నివేశాల్లో ఎక్కువ భాగం కట్ చేయడం సినిమాకు ప్రధాన సమస్యగా మారిందని అందు వల్లే 'రాధేశ్యామ్' మ్యాజిక్ చేయలేకపోయిందని చెబుతున్నారట.

# సుమ పంచాయితీ పెట్టేది ఎప్పుడంటే..!



తెలుగు బుల్లి తెర లేడీ సూపర్ స్టార్ బిరుదు కి సరిగ్గా సూట్ అయ్యే వ్యక్తి యాంకర్ సుమ. బుల్లి తెరపై సుమ చేసిన మ్యాజిక్ మరెవ్వరు కూడా చేయలేరు అనడంలో ఎలాంటి సందేహం లేదు. సుమ చేసిన ఏ షో అయినా... సినిమా ఫంక్షన్ కి హోస్ట్ గా వ్యవహరించినా కూడా అది సూపర్ హిట్ అనే టాక్ నడుస్తోంది. స్టార్ హీరోలు కావాలని మరీ సుమ యాంకర్ గా తమ సినిమా వేడుకలను ప్లాన్ చేసుకుంటారు. ఇండస్ట్రీలో మంచి పేరు దక్కించుకున్న సుమ మరో సారి సినిమా ఇండస్ట్రీ లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతోంది. సుమ కెరీర్ ప్రారంభంలో సినిమాల్లో నటించింది. అయితే నటిగా ఆమెకు ఎక్కువ గుర్తింపు దక్కలేదు. దాంతో చాలా తక్కువ సమయానికే ఆమె సినిమాల నుండి దూరం జరగాల్సి వచ్చింది. బుల్లి తెర పై ఏ సమయంలో అడుగు పెట్టిందో కాని ఆమెకు అనూహ్యంగా లేడీ సూపర్ స్టార్ హోదా దక్కింది. యాంకర్ గా ఆమె కు రేటింగ్ ఇస్తే మొదటి పది స్థానాల్లో ఆమెనే నిలుస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడు ఆమె జయమ్మ పంచాయతీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. సినిమా గురించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ హడావుడి చేస్తోంది. సుమ సినిమా అంటేనే జనాల్లో ఆసక్తి ఉంటుంది.. అలాంటిది సినిమా గురించి వరుసగా వీడియోలు పోస్టర్లు విడుదల చేయడంతో సినిమా పై అంచనాలు మరింతగా పెరిగాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. విడుదల తేదీని ప్రకటించేందుకు కూడా ఒక ఫన్నీ వీడియో ని షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. మొదట ఈ సినిమాను మార్చి 25 వ తారీఖున విడుదల చేద్దామని అనుకుంటున్నాము అని ప్రకటించగా అదే రోజున ఆర్ఆర్ఆర్ సినిమా ఉంది కనుక సాధ్యం కాదని అంటారు. ఆ తర్వాత ఏప్రిల్ నెలలో విడుదల చేద్దాం అనగా కేజీఎఫ్ రాబోతుందని అంటారు. ఆ తర్వాత మే నెలలో విడుదల తేదీని ప్రకటించగా ఆచార్య విడుదల కాబోతుంది అని అంటారు. అలా ఫన్నీగా ఈ వీడియోని డిజైన్ చేశారు. చివరకు సినిమా ఈ సినిమాను ఏప్రిల్ 22 వ తారీఖున ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. చాలా విభిన్నమైన గెటప్పుల్లో సుమ కనిపించబోతోంది. ఒక పల్లెటూరి నేపథ్యం లో ఈ సినిమా రూపొందింది అని ఇప్పటికే వీడియో లు చూస్తే క్లారిటీ వచ్చేసింది. మరి సుమ రీ ఎంట్రీ సినిమా ఎలా ఉంటుంది అనేది చూడాలి.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com